18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 25 ఆగస్టు 2024 | పేజీలు 11

## శ్రీవారిని దర్శించుకున్న ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఏపీ ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామసమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దరిసంచుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగానాయక మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం చేయగా, ఆలయఅధికారులు తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ శ్రావణ మాసం మూడవ శనివారం కావడంతో శ్రీవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయని, మన రాష్ట్రానికి రాబోయేదంత మంచికాలమే అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి వైపు ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు.



## మట్టి వినాయకున్ని పూజిద్దాం...
# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో జిల్లాలో సజావుగా ప్రశాంతంగానిర్వహించాలని, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కోరారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న వరసిద్ధి వినాయక ఉత్సావాల నిర్వహణ, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్, ఎస్పి సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్, మేయర్ డా.శిరీష, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ, నిర్వాహకులు తదితరులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుందామన్నారు. తిరుపతి నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు టీటీడీ సహకార సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ సహకరించాలన్నారు. తిరుపతి నగర వినాయక ఉత్సవ కమిటీ ప్రత్యేక శ్రద్ధతో మహోత్సవాలకు సహకారం అందిస్తున్నందుకు సంతోషమన్నారు. గత సంవత్సరం మిగతా 2లో




## ఆలయ నిర్మాణం ఆపడం
# అమానుషం



- ఆలయాలు ప్రభుత్వ స్థలంలో కాకుండా ఇంకెక్కడ కడతారు సారూ...!
- ఆలయం నిర్మిస్తున్నది భక్తుల కొరకే కానీ ఎవరి స్వలాభాలకు కాదు
- ఆలయ నిర్మాణం ముందు రెవెన్యూ అధికారులు ఇలా బోర్డు పెట్టడం హిందూ ధర్మానికి విరుద్ధం
- రాజకీయ కక్షలతో ఆలయాన్ని నిర్మించ కూడదని కొంతమంది కుట్ర
- రెవెన్యూ అధికారులు పరిశీలించి ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరుతున్న గ్రామస్తులు

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండూరు గ్రామపంచాయతీలో ఉన్న జాతీయ రహదారి పక్క సర్వేనంబర్148లో ప్రభుత్వ భూమి ఉన్నది ఆ భూమిలో గత 2 సంవత్సరాల క్రితం గ్రామస్తులందరూ కలిసి జగత్ చాముండేశ్వరి దేవాలయం నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నారు. అంతటితో గ్రామస్తులందరూ ఏకమై రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రెవెన్యూ అధికారులకు గుడి నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు కోరగా అధికారులు స్పందించి ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుడి నిర్మాణం పనులు మిగతా 2లో

## తిరుమలలో నీటి లభ్యతపై అపోహలొద్దు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు**

**టీటీడీ ఈఓ శ్యామలరావు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈఓ శ్యామలరావు చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈఓ మీడియాతో మాట్లాడుతూ శనివారం నాటికి తిరుమలలో కుమారధార, పసుపుధార, పాపవినాశనం, ఆకాశగంగ గోగర్భం డ్యాంలలో 4,592 లక్షల గ్యాలన్ల నీరు అందుబాటులో ఉంది. తిరుపతి, తిరుమల నీటి అవసరాలకు ఉపయోగపడే తిరుపతిలోని కల్యాణి డ్యాంలో నేటికి 5,608 లక్షల గ్యాలన్ల నీరు అందుబాటులో ఉంది. తిరుపతి, తిరుమలలో ఉన్న నీటిని క్రమ పద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అదనపు నీటి అవసరాలతో సహా 130 రోజుల వరకు (31-12-2024వరకు) సరిపోతుంది.



ఆగస్టు 22న తిరుపతి మున్సిపల్ కమిషనర్, సోమశిల ప్రాజెక్ట్ ఎస్ఈతో చర్చించామన్నారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ కల్యాణి డ్యామ్ నుండి 5 ఎంఎల్‌డి (11లక్షల గ్యాలన్లు) నీటిని అదనంగా సరఫరా చేయడానికి అంగీకరించారు. తద్వారా అదనంగా మరో నెల రోజులు తిరుమల నీటి అవసరాలు తీరుతాయి. కైలాసగిరి రిజర్వాయర్ నుండి మరో 10ఎంఎల్‌డి నీరు తిరుపతికి సరఫరా కానుంది. అదేవిధంగా తిరుపతికి నీటి సరఫరాను పెంచడానికి అదనపు పైప్‌లైన్ వేయడానికి టిటిడి రూ.40 కోట్లు మంజూరు చేసింది.టిటిడి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు మొదటి విడతగా రూ.5.62 కోట్లను విడుదల చేసింది. అదనపు పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను కోరడమైనది. తద్వారా తిరుపతి నుండి తెలుగు గంగ నీరు తిరుమలకు సరఫరా చేయడానికి వీలవుతుంది. అంతకుముందు ఈఓ టీటీడీ ఇంజనీరింగ్, తిరుపతిమున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 సత్యనారాయణ, ఈఈ (వాటర్ వర్క్స్) సుధాకర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ వెంకటరమరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోలా కిరణ్‌కు గౌరవ డాక్టరేట్

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోలా కిరణ్ కుమార్‌కు బెంగళూరు భారత్ విర్చువల్ యూనివర్సిటీ ద్వారా యుఎన్ఓ వారు గౌరవ డాక్టరేట్‌ను అందించారు. ఈ మేరకు శనివారం బెంగళూరు నందు ఇంటర్నేషనల్ భవనంలో జరిగిన గౌరవ డాక్టరేట్ ప్రధాన సమావేశంలో కోలా కిరణ్ కుమార్ భారత్ విచ్వల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో యుఎన్ఓ సంస్థ ద్వారా అందుకున్నారు. కోలా కిరణ్ కుమార్ రెండు దశాబ్దాలుగా చిత్తూరు పరిసర మండలాలలో చేసిన ప్రజాసేవలో చేసిన సేవలను గుర్తించిన యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ గౌరవాన్ని అందించారు. కోలా కిరణ్ మాట్లాడుతూ తాను రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో నిమగ్నమై రాజకీయ నాయకునిగా, సామాన్య ప్రజా సేవకునిగా తన వంతు సేవలను అందించానన్నారు. యావత్ భారతదేశాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో సామాజిక సేవ భావంతో ఎలాంటి ఒత్తిడికి భయపడకుండా తాను తన మిత్ర బృంద సహకారంతో కుటుంబసభ్యుల అండతో కరోనా బారిన పడిన సామాన్యులను ఆదుకున్నామన్నారు. రెండు దశాబ్దాలుగా తాను చేస్తున్న ప్రజా సేవను గుర్తించిన భారత్ విచ్ యూనివర్సిటీ యుఎన్ఓ సంస్థ ద్వారా తనకు డాక్టరేట్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఈ డాక్టరేట్ తనలోని సేవ భావాన్ని మరింత పెంచిందని ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవలను చేసేందుకు కృషి చేస్తానన్నారు. తాను ప్రజా సేవలు చేయడానికి వెన్నంటి ఉండి ప్రోత్సహించిన తన కుటుంబ సభ్యుల కు తాను ఏ పని చేసిన తనకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్న తన మిత్ర బృందానికి కోలా కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆలయ నిర్మాణం ఆపడం అమానుషం

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవాలని తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో ని 148 సర్వే నంబర్‌లో 8 సెంట్లు స్థలంలో గుడి నిర్మాణ పనులు గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో పనులను ప్రారంభించారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వంలో కొంతమంది గ్రామస్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వుంటూ గుడి నిర్మాణాన్ని నిలిపివేశారని మరి కొంత మంది గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామస్తులు వివరాల మేరకు గత రెండు సంవత్సరాలుగా నిర్మించేందుకు గ్రామస్తులు అందరూ కలిసి ఏకాభిప్రాయంతో గుడిని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని అంతటితో కాకుండా రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రెవెన్యూ అధికారులను గుడికి కొంచెం స్థలము కేటాయించాలని కోరగా అదుపులో సానుకూలంగా స్పందించి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుడి నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు తెలిపారు. గుడి నిర్మాణ పనులు కొనసాగే విధంగా తన వంతు అధికారుల సహాయ సహకారాలు అందించాలని కోరామని తెలిపారు. గత వైయస్సార్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి ఆటంకాలు లేకుండా గుడి నిర్మాణ పనులు కొనసాగించామని ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వం మారిన తర్వాత కొంతమంది తెలుగుదేశం పార్టీ నచ్చని వారు కావాలనే ఉద్దేశపూర్వకంగా గుడి నిర్మాణ పనులు అడ్డుకుంటున్నారని సుందర పురం గ్రామానికి చెందిన పిచ్చేరి మల్లెయ్య వాపోయారు. మల్లెయ్య వివరాల మేరకు గ్రామంలో కొంతమంది గ్రామస్తులు హిందువులు అమ్మవారి గుడిని నిర్మించుకోవడం జీర్ణించుకోలేక ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాస్తవానికి గుడి నిర్మాణం పనులు ఎనిమిది సెంట్లు మాత్రమే నిర్మిస్తున్నామని కొంతమంది ఘటన వారు 6




ఎకరాల 65 సెంట్లు భూమిని ఆక్రమించుకున్నట్లు ప్రభుత్వ అధికారులకు మీడియా కు అసత్య ప్రచారాలు చేసి గుడిని నిర్మాణ పనులు ఆపేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబరు 148 లో ఆరు ఎకరాల 65 సెంట్లు భూమి ఉన్నది వాస్తవమేనని అయితే ఆ భూమి మొత్తాన్ని గుడికి సంబంధించినటువంటి వ్యక్తులు ఎవరు కూడా ఆక్రమించుకోలేదని కేవలం గుడికి ఎనిమిది సెంట్లు భూమిని మాత్రమే కేటాయించి గుడి నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. మిట్టకండ్రిగ గ్రామానికి చెందిన వేనాటి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అమ్మవారి గుడి ఉండడం గ్రామానికి ఎంతో మంచిదని ఇక్కడ అమ్మవారు గుడి నిర్మించినప్పటి నుండి ఎంతోమందికి అమ్మవారు కృప కటాక్షం అనుసరించి వారు అనుకున్న పనులు జరిగాయని కొంతమంది గిట్టనివారు ఈ గుడి పై అసత్య ప్రచారాలు చేసి గుడి నిర్మాణ పనులు ఆపేయాలని ఉద్దేశం పూర్వకంగా చేస్తున్నారని అన్నారు. ఈ గుడి నిర్మాణం వల్ల ఎవరికి ఎలాంటి ఆటంకం లేకుండా గుడిని నిర్మిస్తున్నామని అందుకు రెవెన్యూ అధికారులు పరిశీలించి గుడి నిర్మాణ పనులను కొనసాగే విధంగా చూడాలని కోరారు. ఆలయ పీఠాధిపతి శేషగిరి స్వామీజీ వివరాల మేరకు గత రెండు సంవత్సరాలుగా జగత్ చాముండేశ్వరి అమ్మవారి ఆజ్ఞ మేరకు కొండూరు గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమి నందు 148వ సర్వే నంబరులో అమ్మవారి గుడి కోసం ఎనిమిది సెంట్లు స్థలాన్ని గ్రామస్తులందరు సమక్షంలో రెవెన్యూ అధికారులను కోరగా వారు కూడా గుడి కోసం అనుకూలంగా స్పందించారని వారి ఆజ్ఞ మేరకే గుడి నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. అమ్మవారి గుడి నిర్మాణం చేపట్టినప్పుడు నుండి ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తున్నామని అందుకు గ్రామస్తుల కూడా వారి వారి సహాయ సహకారాలు అందించారన్నారు. గత పది రోజులుగా నాపై కొన్ని మీడియా చానల్‌లో నేను 6 ఎకరాల 65 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నట్లు వస్తున్న కథనాలు అవాస్తవమని నాకు అలాంటి దురుద్దేశం లేదని అమ్మవారి ఆజ్ఞతో ఇక్కడ గుడి నిర్మాణం కోసం గ్రామస్తుల కోరిక మేరకే గుడి నిర్మాణం చేస్తున్నాను తప్ప వేరే దురుద్దేశం కాదని అలాంటివి ఏవైనా ఉంటే ప్రభుత్వపరంగా ఎలాంటి చర్యలు తీసుకున్న నేను బాధ్యత వహిస్తానని కన్నీటిపర్యమయ్యాడు. ఈ ప్రాంతంలో జగత్ చాముండేశ్వరి విగ్రహం, స్వర్ణ కాలభైరవుడు, జగత్ ముంగల చండీగ పరమేశ్వరి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి భక్తులకు అమ్మవారి కృపా కటాక్షంలో ఎల్లవేళలా ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**కొస మెరుపు...** రెవెన్యూ అధికారులు అమ్మవారి గుడి ముందు ఇలా బోర్డులు పెట్టడం హిందూ ధర్మానికి విరుద్ధంగా ఉందని కాబట్టి అధికారులు విచారణ చేపట్టి ఆలయానికి సంబంధించిన 8సెంట్లు స్థలం కేటాయించి మిగతా స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి

### సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 14వ తేదీన జరగబోవు జాతీయ లోకాదాలత్‌ను జయప్రదం చేయాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జ్ రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం పుత్తూరు కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని, దాని పై అప్పీల్ ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులను రాజీ చేసుకోవచ్చునని, రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో ప్రీ ట్రిగేషన్ కేసులను (కోర్టు లో పెండింగ్ లేని కేసులు) రాజీ చేస్తారని,కచ్చి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే విదంగా న్యాయ వాదులు సహకరించాలన్నారు. అనంతరం పుత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి. జానకి మాట్లాడుతూ ప్రతి న్యాయవాది కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ సమావేశం లో పుత్తూరు పోలీస్ శాఖ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## ఆదర్శవంతుడు మునివెంకటప్ప

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని లద్దిగంలో ఒక సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టి చదువుకుని, ప్రపంచమేధావి బాబాసాహేబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దయవలన రిజర్వేషన్‌తో అంచెలంచెలుగా ఎదిగి ఐఏయస్ పాస్సై ప్రిన్సిపల్ సెక్రెట్రీ స్థాయివరకు ఎదిగినగొప్ప మహోన్నతుడు, దార్శనికుడు, ఆదర్శప్రాయుడు మునివెంకటప్ప. ఆయన పదవ వర్ధంతి సందర్భంగా టి.మునివెంకటప్ప చారిటబుల్ ట్రస్ట్‌ను గౌతమి ఏర్పాటు చేశారు. ఆయన స్మృతివనం వద్ద నివాళ్ళు అర్పించి, బడుగుబలహీన వర్గాలకోసం చిన్న కార్యక్రమం ఏర్పాటు చేశారు. చౌడేపల్లి యస్సి, బిసి, బాలికల వసతి గృహం లో గల విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ఫాడ్‌లను అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునివెంకటప్ప చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు గౌతమి, సుదర్శనం చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి, ప్రొఫసర్ వెంకటరెడ్డి, మాలమహానాడు రాష్ట్రఅధ్యక్షులు యమలా సుదర్శనం, రిపబ్లిక్ పార్టి ఆఫ్ ఇండియా రవి, జనశ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు రమణ,అద్వకేట్ శ్రీనివాసులు, సుమిత్రా రమణ, బ్యాంకు రెడ్డెప్ప, సాంఘిక సంక్షేమ శాఖ ఏ.యస్.డబ్యూ నరసింహులు, చంద్రన్న, బాయ్స్ హాస్టల్ వార్డెన్ సురేష్ బాబు,బాలికల హాస్టల్ వార్డెని దీపా, సురేష్, ఆంజి, విధ్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# మట్టి వినాయకున్ని పూజిద్దాం...
# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

గజ ఈతగాళ్లు సమస్య ఉండిందని కమిటీ సభ్యులు తెలుపగా, ఈ సారి అలాంటి సమస్యలు లేకుండా మత్స్య శాఖ అధికారి వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. గజ ఈతగాళ్లు తగినంతమంది ఉండేలా చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉంటుందని , లక్షల విగ్రహాలు పూజింప బడతాయని మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని వుండదని తెలిపారు. అన్నమాచార్య కీర్తనల బృందాలను టీటీడీ వారు ఏర్పాటు చేయాలని, ఆర్చిలు, పట్టణంలో పలు ప్రాంతాల్లో, డెకరేషన్ లైటింగ్, అరటి తోరణాలు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లీచింగ్, శానిటేషన్, త్రాగు నీరు, స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్ పోలీస్ వారితో సమన్వయము చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. నిమజ్జన కార్యక్రమం కొరకు నీటి నిల్వ తగినంత ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వినాయక సాగర్, చెన్నాయ గుంట, దామినేడు వద్ద నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. తుడా నుండి షామియానా, టేబుల్ ఇతర ఏర్పాట్లు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ వారు బస్ ట్రాఫిక్ రూట్ సమన్వయం పోలీస్ వారితో చేసుకోవాలని సూచించారు. అంబులెన్స్‌ల ఏర్పాటు, ప్రథమ చికిత్స ఏర్పాటు ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెన్నాయ గుంట వద్ద కరకట్ట పరిశీలించాలని సూచించారు. ఏపీఎస్పీడిసిఎల్ వారు పవర్ కట్ లేకుండా చూడాలని, కరెంట్ తీగలు వేలాడుతుంటే వాటిని సరిచేయాలని, నిమజ్జన ప్రాంతంలో జనరేటర్ తదితర ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అన్ని పట్టణాల్లో, మండలాల్లో కూడా పోలీస్, రెవెన్యూ, మండల అధికారులు, పంచాయితీ రాజ్, మునిసిపల్ అధికారులు సమన్వయంతో వినాయక విగ్రహ ఏర్పాట్లు, నిమజ్జన ఏర్పాట్లు సామరస్యంగా ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సుమారు 2500 విగ్రహాలు ఏర్పాటు కానున్నాయని పండుగ వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ వారు వినాయక సాగర్ నందు తగినంత నీరు ఉండేలా చూసుకోవాలని శానిటేషన్ క్లోరినేషన్ పారిశుధ్యం చక్కగా ఉండాలని అన్నారు. నీటిలో బ్యారికెడింగ్ పక్కాగా ఏర్పాటు ఉండాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం రూట్ వారీగా వారికి డేట్, టైం కేటాయించి సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. మేయర్ మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాలుగా శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ వారి సహకారంతో మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, అధికారులు, అందరు జిల్లా అధికారులు పూర్తి సమన్వాయంతో సజావుగా నిర్వహించాలన్నారు. ఈ సారి కూడా పర్యావరణ హిత వినాయకుల ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ సమన్వయంతో వినాయక మహోత్సవాల ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ వినాయక మహోత్సవ కమిటీ నిర్వహణ, నిమజ్జన కమిటీలతో సమన్వయంతో పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ విండో విధానంలో ఫైర్ విద్యుత్, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు ఒకే వేదిక లో కూర్చునేలా ఏర్పాటుతో పర్మిషన్లు త్వరితగతిన ఇచ్చేలా ఇవన్నీ విగ్రహాల ఏర్పాటుకు రెండు మూడు రోజులు ముందే ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మంటపానికి బాధ్యుల వివరాలను ముందుగా తీసుకుంటామని రాత్రి 10 నుండి ఉదయం 6 వరకు ఎలాంటి మైక్ సౌండ్ సిస్టం డిజే వాడరాదన్నారు మండపాలలో భక్తిపాటలు మాత్రమే ప్లే చేయాల్సి ఉంటుందని ఇతర పాటలు ఉండరాదని కోరారు. క్రేన్ ఏర్పాటు ఉండాలని, వాహనాలు మధ్యలో పాడైతే వాటిని రిపేర్ చేయడానికి తగినంత మంది మెకానిక్ లు అందుబాటులో ఉండేలా రవాణా శాఖ వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్గాలుగా ఏర్పడి గొడవలు పడకుండా అందరూ ప్రశాంతంగా వినాయక మహోత్సవాలు జరిగేలా అందరూ సహకరించాలని, త్రాగి గొడవలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ పలు అంశాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారు మాట్లాడుతూ పార్వతీపుత్ర పర్యావరణ మిత్ర అనే కార్యక్రమం ద్వారా మట్టి వినాయకుల తయారీ, వాటిని మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక సాగర్ నందు వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రతిసారీ జరుగుతుందని, అలాగే మూడు చెరువులలో కూడా చుట్టు పక్కల ప్రాంతాల వారు నిమజ్జనం చేస్తారని, 3, 5 రోజులు, 9 రోజులు, 11 రోజులులో నిమజ్జనం జరుగుతాయని, ఎక్కువ శాతం 3రోజులకు నిమజ్జనం చేస్తారని, అన్ని శాఖలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, నాగభూషనరావు, తుడా సెక్రెటరీ వెంకట నారాయణ, ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి, డీపీఓ సుశీలదేవి, తిరుపతి వరసిద్ది వినాయక మహోత్సవ కమిటీ ప్రతినిధులు శ్రీనివాస్ భాను ప్రకాష్ రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి ఆర్.సి మునికృష్ణ మాగంటి గోపాల్ రెడ్డి గుండాల గోపినాథ్, అజయ్ పాల్గొన్నారు.

## జ్ఞాన ప్రసన్నంబ భీమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని భీమగాని పల్లిపంచాయతీలో భీమ గాని పల్లిలో వెలిసిన జ్ఞాన ప్రసూనాంబ భీమేశ్వర స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు అభిషేకాలు వక్కంతం ఫ్యామిలీ వారిచే నిర్వహించడంజరిగింది. మూడవ శ్రావణ శనివారంను పురస్కరించుకొని ఆలయంకు భక్తాదులు వందల సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్ఞానప్రసూనాంబ భీమేశ్వర స్వామి ఆలయమునందు స్వామివారి ఆశీర్వాదాలు పొంది ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భీమగాని పల్లి గ్రామస్తులు, ఒక్కంతం ఫ్యామిలీ భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో అక్రమ మద్యం విక్రేత

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు సెజ్ అపాచీ కంపెనీ గేటు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏపీ 03 సిఎక్స్ 3624 నెంబర్ గల బైక్‌పై కాదలూరు గ్రామానికి చెందిన పాలా ముని శేఖర్ అక్రమంగ మద్యాన్ని అధిక రేట్లకు విక్రయిస్తున్నారని సమాచారం తెలుసుకున్న తడ ఏఎస్ఐ వి.రాఘవయ్య తన సిబ్బందితో, మధ్యవర్తులతో అక్కడకు చేరుకొని మద్యం విక్రయిస్తున్న అమ్ములు శేఖర్ వద్దకు వెళ్లగా అతని వద్ద 10 మద్య సీసాలను గుర్తించి వాటిని అధిక రేట్లకు విక్రయిస్తుండగా అతనిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.నరసింహారావు తెలిపారు.

## నాటసారా స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు గుడిపాల మండలం



తనిఖీలు నిర్వహించారు. గట్రాళ్లమిట్ట చెందిన బెంజిమెన్ చర్చి ఇంటి వెనకాల164 ప్యాకెట్స్ సుమారు 32లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. అదేవిధంగా బాపనతిమ్మయ్యపల్లి 62ప్యాకెట్స్ సుమారు 12లీటర్లు గుర్తించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## విద్యార్థులకు పద్యపఠన పోటీలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, కమ్మకండ్రిగలో



శనివారం గిడుగు వేంకట రామమూర్తి జయంతి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.వాగ్దేవి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ పద్యం యొక్క భావాన్ని తెలుసుకొని ఆచరించినట్లయితే నిజ జీవితంలో మంచి స్థితికి చేరుకోవచ్చునన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ పద్యం యొక్క పరమార్థాన్ని తెలిపారు. వేమన, సుమతి వివిధ శతకాలలోని పద్యాలను రాగయుక్తంగా ఆలాపించి భావాన్ని తెలియజేసి విద్యార్థిని విద్యార్థులను అలరింపజేశారు. న్యాయనిర్ణేతలుగాఉపాధ్యాయులు దిలీప్ కుమార్, లీలారాణి వ్యవహరించిన పద్య పఠన పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు గిడుగు రామమూర్తి జయంతి ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా బహుమతులు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్, విశ్వనాథం, సుబ్రహ్మణ్యం లీలారాణి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గౌరవం.. సుధా యాదవ్‌కి డాక్టరేట్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాజకీయాలలో నైతిక విలువలను అనుసరిస్తూ, సామాజిక సేవా




కార్యక్రమాలు నిర్వహిస్తున్న తిరుపతి రూరల్ మండలం, పుదిపట్ల పంచాయతీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నేత, బడి సుధాయాదవ్ సేవలను గుర్తించిన బెంగళూరులోని భారత్ విర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ప్రధానం చేసింది. ఛైర్మన్ ఎం.ఎం. అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండర్ ఇన్ ఆర్మీ చీఫ్ కౌశిక్ విశాల్ హాజరయ్యారు. యూనివర్సిటీ డీన్ స్వామి నాథన్ ఈ సర్టిఫికెట్‌ను ప్రధానం చేశారు. 20 ఏళ్ల క్రితం మాజీ మంత్రి గల్లా అరుణకుమారి ఆశీస్సులతో రాజకీయ రంగప్రవేశం చేసి జిల్లా అధికారయంత్రాంగం, ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సేవలను గుర్తించి ప్రోత్సాహంగా బెంగళూరులో తనకు డాక్టరేట్ అందజేశారు. ఈ ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్ళుతాను. నా సేవలను గుర్తించి భారత్ విర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ డాక్టరేట్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం గర్వంగా ఉంది. చంద్రగిరి ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఈ డాక్టరేట్ సర్టిఫికెట్ నాలో మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందని బడి సుధా యాదవ్ పేర్కొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ఆశయం : డాక్టర్ రశ్మిత

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో చామంతిపురం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు డాక్టర్ రశ్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ తెలిపారు. సీజన్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 97మందికి ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ రష్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత, శ్రీలక్ష్మి, యమునా, మనీమేఘాల, 104ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ఐసి ఏజెంట్ డీవీ.గిరికి డాక్టరేట్ ప్రధానం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** గత ఎంతో కాలంగా పేద బడుగు బలహీన వర్గాల వారికి నిస్వార్ధంగా సామాజిక సేవ చేస్తున్న చిత్తూరు నగరానికి చెందిన ప్రముఖ ఎల్ఐసి ఏజెంట్ డివి గిరికి అత్యుత్తమ గౌరవం దక్కింది. ఆయన చేస్తున్న సేవలు గుర్తింపుగా బెంగళూరుకు చెందిన భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ అండ్ ఎడ్యుకేషన్



డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. శనివారం ఉదయం బెంగళూరు నగరంలోని భారత్ వర్చువల్ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కమాండర్ ఇన్ చీఫ్ ఆర్మీ కల్నల్ కౌశిక్ విశాల్, యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ ఎంఎం హమీద్, డీన్ టిఎన్ స్వామినాథన్ చేతుల మీదుగా గిరి డాక్టరేట్‌ను అందుకున్నారు. అవార్డు అందుకున్న డివి.గిరి విలేకరులతో మాట్లాడుతూ కూడు, గుడ్డ, ఇల్లు లేని వారికి తాను గత 20 సంవత్సరాలుగా తనకు తోచిన సాయం చేస్తున్నానన్నారు. అదే క్రమంలో కరోనా మహమ్మారి ప్రబలిన సందర్భంలో వేలాది మందికి నెలల పాటు అన్నదానం చేసినట్లు వివరించారు. ఇలా తాను చేసిన సేవలను భారత్ వర్చువల్ యూనివర్సిటీ గుర్తించి తనకు డాక్టరేట్ ప్రధానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇక పైన సైతం తన సామాజిక కార్యక్ర మాల్ని విస్తృతంగా కొనసాగిస్తానని హామీఇచ్చారు. ఇదిలా ఉండగా డాక్టరేట్‌ను అందుకున్న డివి.గిరిని ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఎల్ఐసి కార్యాలయ అధికారులు, సిబ్బంది, సహచర ఏజెంట్లు అభినందించారు.

# సమగ్ర యాజమాన్య పద్ధతులతోఅధిక దిగుబడులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని చిత్తూరు డివిజన్ ఏడిఏ ఉమా అన్నారు. శనివారం చార్వాకాని పల్లెలో వేరు వేరుశెనగ పంటపై పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు శాస్త్రీయ పద్ధతులతో సమగ్రమైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. రైతు శిక్షణ కేంద్రం ఏవో ప్రసన్న మాట్లాడుతూ రసాయనిక ఎరువులు,పురుగు మందులు కలుపు మందుల ద్వారా అనేకఅనర్థాలు వ్యాధులు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని, భావితరాలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని సుహార్లత మాట్లాడుతూ నేటి వర్షాభావ పరిస్థితి వల్ల వేరుశనగపంట బెట్టకు గురవుతోందని బెట్టను తట్టుకోవడానికి రెండు శాతం యూరియా ద్రావణం పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పొలంబడి ఆవశ్యకతను గురించి ప్రకృతి వ్యవసాయం గురించి సీఎస్ అగ్రహారం, చార్వాకాని పల్లి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్ నాయుడు లక్ష్మి, ధనలక్ష్మి హరికృష్ణారెడ్డి, ఆర్.ఎస్కే సిబ్బంది ఢిల్లీ బాబు, సంధ్య క్రాంతి, సుప్రియ పాల్గొన్నారు.



# మీ భద్రతే మా ప్రథమ కర్తవ్యం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** శాంతిభద్రతలు కాపాడడానికి పోలీస్‌శాఖ ఒక అడుగు ముందుకు వేసి మీ భద్రతే మా ప్రథమ కర్తవ్యంలి ఎస్పి మణికంఠ చందోల్ ఒక గొప్ప సందేశం ఇవ్వడం జరిగింది. ఈ గొప్ప సందేశం ఆధారంగా ఎస్సై రామ్మోహన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ మీ ప్రాంతంలో ఏదైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిన, ఇతరత్రా సమస్యలు లేదా దొంగతనాలు జరిగిన నేరాలు జరిగిన వెంటనే పోలీస్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. మీ భద్రతే మా ప్రథమ కర్తవ్యం అనుమానాస్పద వ్యక్తులు కనబడ్డ వెంటనే పోలీస్ శాఖ



వారికి సమాచారం ఇవ్వాలి సమాజంలో శాంతిభద్రతల కొరకు మీరు ఇచ్చే సహాయం ఎంత ముఖ్యమైనదని ఏ చిన్న అనుమానం వచ్చిన డైల్ 100కాల్ చేయాలని తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ దానితోపాటు నేరాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని సైబర్ నేరాలు, దొంగతనాలు అనుమానాస్పద వ్యక్తులు సంచారం వంటి సమస్యలు మన సమాజంలో విస్తరిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సమాచారం ఇవ్వడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. ప్రజలు కూడా తమ భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దూరప్రాంతాలకు వెళ్ళేటప్పుడు పోలీస్ శాఖకు సమాచారం ఇస్తే సమాచారం ఇచ్చిన ఇంటిలో కెమెరాల అమర్చుతారని మీడియా సమావేశంలో తెలిపారు.

# అనధికార, అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చట్టవిరుద్ధం

## - కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరుకార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో అనధికార, అనుమతి లేని ప్లాట్లు, స్థలాలు ఉన్నట్లు గుర్తించామని, వీటిని కొనుగోలు చేయడం చట్ట



విరుద్ధమని కమిషనర్ డా. జె అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతాల్లో అనధికారికంగా లేఔట్లను ఏర్పాటు చేసినట్లు గుర్తించామని ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన లేఔట్లలో స్థలాలు, ప్లాట్లు కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు చేయబడవని తెలిపారు. ఇలాంటి స్థలాల్లో భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరగదని, మౌలిక సదుపాయాలు కల్పన రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించబడవని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అనధికార, అనుమతి లేని లేఔట్ల వివరాలను నగర పాలక సంస్థ కార్యాలయం, నగరపాలక సంస్థ అధికారిక సామాజిక మాధ్యమాల్లో పొందుపరిచినట్లు వివరించారు. ఇదే సమయంలో అనధికారికంగా లేఔట్లను వేసి స్థలాలను విక్రయిస్తున్న సంబంధిత స్థల యజమానుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# క్యాంటీన్‌ను ప్రారంభించిన టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, ఎస్పీ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్) కార్యాలయం ఆవరణలో ఉద్యోగుల సంక్షేమార్థం వెల్ఫేర్ క్యాంటీన్ ను రెడ్ శాండల్ టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.శ్రీనివాస్ సమక్షంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన టాస్క్ ఫోర్సు అధికారులు, ఆపరేషన్ సిబ్బందితో సమావేశమై ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ టీమ్స్ బాగా పని చేస్తున్నాయని, ఇందులో మరింత ముందుకు వెళ్లడానికి తీసుకోవాల్సిన అంశాలపై సూచనలు చేశారు. క్యాంటీన్ నిర్మాణంలో సహకరించిన సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఎస్పీ శ్రీనివాస్ పాటు రైల్వే కోడూరు, కడప సబ్ డివిజన్ అధికారులతో ఆపరేషన్లు సమర్థవంతంగా నిర్వహించడం గురించి పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు డీఎస్పీ చెంచుబాబు, ఏసీఎఫ్



శ్రీనివాస్ ఆర్ఐ లు కే.సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు, కృపానంద, సీఐ సురేష్ కుమార్, ఎఫ్ ఆర్ ఓలు మురళీ కృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాలువల్లో వ్యర్థాలు వెయ్యకండి : నగర మేయర్

## - నగరంలో పెద్ద కాలువల్లో వ్యర్థాలు తొలగింపు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నగరపాలక పరిదిలో జరుగుతున్న పెద్ద కాలువల్లో పూడికలు పనులు త్వరగా తొలగించాలని ఇంజనీరింగ్, హెల్త్ అధికారులను నగర మేయర్ డాక్టర్ శిరీష ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని జరుగుతున్న చిన్న, పెద్ద మురుగు కాలవల్లో పూడిక పనులను తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ పరిశీలించారు. శనివారం ఉదయం 27వ డివిజన్ పరిధిలోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గంగమ్మ గుడి ఆర్చ్ వద్ద కాలవల్లో పూడికలను త్వరగా తొలగించాలని ఇంజనీరింగ్, హెల్త్ అధికారులను ఆదేశించారు. మీడియా తో మేయర్ మాట్లాడుతూ ముందస్తు చర్యలుగా రాబోయే వర్షాకాలంలో ఎక్కడ కాలవల్లో నీరు నిలవకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా రూ.90 లక్షల వ్యయంతో నగరపాలక పరిధిలోని చిన్నకాలువలు, పెద్ద కాలువల్లో సీల్డ్ (పూడికలు) వ్యర్థాలు తొలగిస్తున్నామని తెలిపారు.



ప్రతి ఒక్కరు పాటించాల్సింది విషయం ఏమిటంటే కాలవల్లో వ్యర్థాలు వేయకుండా ఉండాలని కోరారు. ప్రతిరోజు నగరపాలక ఇంటి వద్దకే వాహనాలు వస్తున్నాయని, తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి సిబ్బందికి అందించాలని, అలాగే ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు శానిటరీ సూపర్‌వైజర్ సుమతి, డి.ఈ.రాజు, సచివాలయ సిబ్బంది గోపాలకృష్ణ పల్లవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడే వ్యక్తి అరెస్ట్

## - రూ.7 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాత్రివేళలో ఇంటి దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని శనివారం ఉదయం తిరుచానూరు ఫ్లైఓవర్ పై అరెస్ట్ చేశారు, వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం సైదరాబాద్ రాజీవ్ గృహకల్ప క్వార్టర్స్, ఎల్లమ్మబండ, కూకట్పల్లి చెందిన షేక్ బాబావలి ఏపండు (32) తెలంగాణలోని కూకట్ పల్లి, మేడ్చెర్ల, మల్కాజ్గిరి, షాపూర్, మహబూబ్ నగర్,ఆంధ్రప్రదేశ్ లోని పెద్దకాకాని,




ఆరండల్‌పేట, నల్లపాడు, దర్శి, అనకాపల్లి, నరసరావుపేట, గురజాల, దాచేపల్లి, మాచర్ల, కర్నూలు ,వినుకొండలలో పలు దొంగతనాలు చేసి పేరున్న నేస్తుడుగా ఉన్నాడు. తిరుపతి జిల్లా ,శ్రీకాళహస్తి పట్టనానికి చుట్టుపక్కల జరుగుతున్న ఇంటి దొంగతనములపై నిఘా ఉంచి దొంగలను పట్టుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్ ఆదేశాలపై తిరుపతి క్రైమ్ డిఎస్పి వి. రమణకుమార్ ఆధ్వర్యంలో తిరుపతి సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ సాయినాథ్ చౌదరి, క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వేరువేరు బృందాలుగా ఏర్పడి శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో తిరుచానూరు– తిరుపతి ఫ్లైఓవర్‌పై సమీపంలో దొంగని అరెస్ట్ చేశారు. అతన్ని నుంచి సుమారు రూ.7 లక్షల విలువైన 100 గ్రాములు బంగారు, 400 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.90 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదింపులో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికని జిల్లా ఎస్పీ అభినందిస్తూ పోలీసు సిబ్బందికి రివార్డు నిమిత్తం ప్రతిపాదనలు పంపనట్లు తిరుపతి క్రైమ్ డిఎస్పి టీవీ రమణ కుమార్ మీడియాకు తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వండి

## - ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. శనివారం చిత్తూరు సబ్ డివిజన్ కు నూతన డీఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన సాయినాథ్. అనంతరం డీఎస్పీ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు.

# కుప్పం టీడీపీ నేత కుటుంబానికి లోకేశ్ భరోసా

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి త్రిలోక్ భార్య శ్రీమతి భాగ్యలక్ష్మి శుక్రవారం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసారు. టీడీపీ నాయకులు త్రిలోక్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో.. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. చంద్రబాబు అరెస్టు సమయంలో త్రిలోక్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా.. నేటికీ చికిత్స పొందుతున్నారు. దీంతో సాయం కోసం ఆయన భార్య భాగ్యలక్ష్మి లోకేశ్ ను, చంద్రబాబును కలవడంతో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకుంటానని శ్రీ మతి భాగ్యలక్ష్మి త్రిలోక్ కి ధైర్యం చెప్పడం జరిగింది.



# బాధ్యతలు చేపట్టిన సమాచార శాఖ, సహాయ పౌర సంబంధాల అధికారి

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి నేడు భాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం నందు సీనియర్ సహాయకులుగా పని చేస్తున్న గోపికి సహాయ పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి కల్పిస్తూ తిరుపతి కార్యాలయంలో ఖాళీగా ఉన్న స్థానం నందు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, కడప వారు పోస్టింగ్ ఇస్తూ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నేడు శనివారం ఉదయం తిరుపతి సహాయ పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టారు.



ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పద్మావతి, ఖాట్మండు మహిళా విశ్వవిద్యాలయాల మధ్యన ఒప్పందం

**తిరుపతిసిటీ మేజర్‌న్యూస్:** నేపాల్ దేశంలోని, ఖాట్మండు విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మధ్య కుదిరిన ఎంఓయులో భాగంగా స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ టీం వారు ఖాట్మండు లోని ఎక్కుమయి ఫన్ మహిళా యూనివర్సిటీ వారు సందర్శించారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ వి ఉమా ,వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్.ఎన్. రజిని, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ .పి.విజయ లక్ష్మి , డీన్.సెంటర్ ఫర్ ఇంటర్నేటినల్ రిలేషన్, ఇంటర్నేటినల్ మెంబెర్స్ తో మాట్లాడుతూ మ్యూజిక్, ఇంజనీరింగ్ ఫార్మసీ, బయోటెక్నాలజీ, సోషల్ వర్క్, ఇంగ్లీష్ లిటరేచర్, క్రాఫ్స్ విభాగాలలో స్టూడెంట్ మొబిలిటీ, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ , జాయింట్ సెమినార్స్, వర్క్ షాప్స్, కొలాబరేటివ్ ప్రాజెక్ట్స్ , ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ చేయడానికి ఎంతో ఆస్కారం ఉందని వివరించారు .అంతేకాకుండా మ్యూజిక్ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ, డాన్స్ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీతో కలిసి ఇంక్యుబేషన్ సెంటర్స బయోనెట్ ను సందర్శించారు.

# ఆలయాల్లో శ్రావణమాస పూజలు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** శ్రావణమాసం పురస్కరించుకొని భక్తులు శనివారాలలో శనివార వ్రతం పూజ ఉపవాసం తదితర ఆచారాలు ఈ యొక్క శ్రావణమాసంలో హిందువులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మండలంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో వారి మొక్కులను తీర్చుకున్నారు. రాళ్ళబూదుగురు గ్రామంలో కొండపై వెలిసిన అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూడవ శనివారం పురస్కరించుకొని అధిక సంఖ్యలో



భక్తులు విచ్చేసి తలనీలాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులచే ప్రాకార ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం గ్రామ వీధులలో స్వామివారు ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని పలువురు భక్తులచే అందిచ్చారు.

# సెప్టెంబర్ 2 నుంచి పలు రైళ్లు రద్దు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా భారతీయ రైల్వే అన్ని డివిజన్ల పరిధిలో సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునీకరణ పనులు చేపట్టింది. దీనిలో భాగంగా విజయవాడ డివిజన్‌లో కూడా పనులు జరుగుతుండటంతో వచ్చేనెల రెండోతేదీ నుంచి 29వ తేదీ వరకు డివిజన్ పరిధిలో పలు రైళ్లను రద్దు చేశారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రయాణికులు సహకరించాలని విజయవాడ డివిజన్ అధికారులు కోరారు. విజయవాడ, రామవరప్పాడు మధ్య పాక్షికంగా రద్దయిన రైళు మచిలీపట్నం-విజయవాడ (07896), విజయవాడ-మచిలీపట్నం (07769), నర్సాపూర్-విజయవాడ (07863), విజయవాడ-మచిలీపట్నం (07866), మచిలీపట్నం-విజయవాడ (07770), విజయవాడ-భీమవరం జంక్షన్ (07283), మచిలీపట్నం-విజయవాడ (07870), విజయవాడ-నర్సాపూర్ (07861) గుణదల, భీమవరం, నిడదవోలు మీదుగా దారి మళ్లించిన రైళ్ల వివరాలు సెప్టెంబరు 2, 9, 16, 23 తేదీల్లో ఎర్నాకుళం – పాట్నా (22643) సెప్టెంబరు 7, 14, 21, 28 తేదీల్లో భావ్ నగర్ – కాకినాడపోర్ట్ (12756) సెప్టెంబరు 4, 6, 11, 13, 18, 20, 25, 27 తేదీల్లో బెంగళూరు – గౌహతి (12509) రైళ్లను దారి మళ్లించారు. సెప్టెంబరు 2, 4, 6, 7, 9, 11, 13, 14, 16, 18, 20, 21, 23, 25, 27, 28 తేదీల్లో ఛత్రపతి శివాజీ టెర్మినస్ – భువనేశ్వర్ (11019) సెప్టెంబరు 2 నుంచి 29వరకు ధన్‌బాద్ – అలెప్పి (13351) సెప్టెంబరు 5, 12, 19, 26తేదీల్లో టాటా – యశ్వంత్‌పూర్ (18111) సెప్టెంబరు 4, 11, 18, 25 తేదీల్లో జసిధి(జార్ఖండ్) – తాంబరం (12376) సెప్టెంబరు 2, 9, 16, 23 తేదీల్లో హాతియా – ఎర్నాకుళం (22837) సెప్టెంబరు 7, 14, 21, 28 తేదీల్లో హాతియా – బెంగళూరు (18637) సెప్టెంబరు 3, 8, 10, 15, 17, 22, 24, 29 తేదీల్లో హాతియా – బెంగళూరు (12835) సెప్టెంబరు 6, 13, 20, 27 తేదీల్లో టాటా – హాతియా (12889) ఈ తేదీల్లో ప్రయాణికులు దారి మళ్లించిన రైళ్ల మార్గాలకు అనుగుణంగా తమ ప్రయాణాలను మార్పు చేసుకోవాలని అధికారులు సూచించారు. విజయవాడ–గూడూరు డివిజన్ మధ్య, విజయవాడ–విశాఖపట్నం మధ్య మూడో రైల్వే లైను నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఆయా మార్గాల్లో కూడా కొన్నింటిని అధికారులు రద్దు చేశారు. అయితే ప్రయాణికుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో కొన్నింటిని పునరుద్ధరించారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతి పై సమీక్షించిన స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. మౌర్య



**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతి పై తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సమీక్షించారు శనివారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజినీరింగ్ ఏఈకామ్ కాంట్రాక్టు ప్రతినిధులతో నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సమీక్షించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు ఇప్పటికే ఆలస్యం అవుతున్నదని, త్వరగా పూర్తి చేయాలని అన్నారు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ ఐ ట్రిపుల్ సి ప్రాజెక్ట్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరగనుందని అన్నారు పర్యవేక్షణ లోపంతోనే పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. అధికారులు, నిర్మాణ నిర్వాహకులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా చేయాలని అన్నారు పనుల్లో జాప్యం జరగకుండా అనుకున్న మేర పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కేంద్రం ద్వారా నగరంలో భద్రత మరింత పెరుగుతుందన్నారు అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ నగరంలో కాలుష్య నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్లు, అపరాధ రుసుం విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారానే సాగించేందుకు వీలుంటుందన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శనివారం ఉదయం తిరుమలలో రాష్ట్ర గనుల భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శ్రీ బాలకృష్ణ గురూజీ తదితరులతో పాటు కలిసి శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శించుకుని వివిధ మఠాలకు చెందిన స్వామీజీలను కలవడం జరిగింది.



# పార్కు సుందరీకరణ పనులు వేగవంతం చేయండి

## – నగర కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరం లోని స్థానిక మిట్టూరు మునస్వామి నాయుడు మున్సిపల్ పార్కు జరుగుతున్న సుందరీకరణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని కమిషనర్ డా. జె అరుణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కమిషనర్ పార్కులో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. పార్కులో పచ్చదనం మరింత పెంచేలా ఎక్కువ మొక్కలు నాటాలని, నడకదారులు మరింత పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కులో లైటింగ్ సామర్థ్యం పెంచేలా అధిక సామర్థ్యం ఉన్న లైట్లు వేయాలన్నారు. పార్కులో ఇప్పటికే ఏర్పాటు చేసిన పిల్లల ఆట వస్తువులను పరిశీలించారు. మిగిలిన ఆట వస్తువులను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రహరీలకు పెయింటింగ్ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. పార్కులో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈలు లోకేష్, రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్య సంరక్షణకే ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం

**– కుప్పం ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన నేత సీఎం చంద్రబాబు**
**– ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

**శాంతిపురం, మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు టిడిపి కుప్పం నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. శాంతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి రోగులను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆప్యాయంగా పలకరిస్తూ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కుప్పం నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాలను పెంచిన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. 8సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసిన కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం చంద్రబాబు తీర్చుకుంటారన్నారు. గతంలో కుప్పం నియోజకవర్గ రైతులకు పాడి ఆవులు ఇచ్చే అందరూ హేళన చేశారని ఇప్పుడు జిల్లాలో పాల ఉత్పత్తిలో కుప్పం ప్రథమ స్థానంలో ఉందన్నారు. కుప్పం లాంటి మారుమూల గ్రామంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని వైద్య సేవలు కల్పిస్తామన్నారు ఈ. కార్యక్రమంలో శాంతిపురం టిడిపి అధ్యక్షులు విశ్వనాథ నాయుడు జిల్లా డీఎంహెచ్వో ప్రభావతి, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ జిల్లా ఇమేనేజెస్ ఆఫీసర్ హనుమంతరావు తాసిల్దార్ జి శివయ్య ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ డాక్టర్ హరినాథరెడ్డి డాక్టర్ వంశీ కృష్ణ డాక్టర్ ప్రసాద్ జిల్లా కంటి వెలుగు ఆఫీసర్ డాక్టర్ అర్పిత వైద్యులు, టిడిపి, జనసేన, బిజెపి నేతలు జనార్ధన్ రెడ్డి ఆర్ఎస్ మనీ కార్యదర్శి నాగరాజు, కార్యకర్తలు, ప్రజలు, కంటి రోగులు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## – చిత్తూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిత్య బాబు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు తెలిపారు. శుక్రవారం నగర పరిధిలో జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 21 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం ఉదయం ప్రవేశపెట్టగా జడ్జి ఉమా దేవి వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 21 వేల రూ.ల ఫైన్ విధించడం జరిగింది. తొమ్మిది నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 282 మందికి సుమారు 22 లక్షల రూపాయల ఫైన్ విధించడం జరిగింది. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేనిచో భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది, మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10 వేలు జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ.15 వేల రూపాయలు లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ నిత్య బాబు తెలిపారు.

# 1న బ్లాక్ డే.. సీపీఎస్ ఉద్యోగుల సదస్సు



**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రెస్ క్లబ్ లో బ్లాక్ డే / సీపీఎస్ ఉద్యోగుల సదస్సు కార్యక్రమంపై ఆంధ్ర ప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు సీపీఎస్ రద్దు అని జీపీఎస్ తెచ్చారని, సకాలం డీఏలు అని ఒక డీఏ కూడా ఇవ్వలేదని, మెరుగైన పీఆర్సీఅని రివర్స్ పీఆ ర్సీబలవంతంగా రుద్దారని, ఉద్యోగుల ఫ్రెండ్లీ అని అరెస్టులు, కేసులు పెట్టారని, ప్రశ్నించిన ప్రతి గొంతుకను అధికారంతో, అధికారులతో అరాచకానికి ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయాలన్నీ గతంలో అందరికి విదితమే అని, అందుకే నిశబ్ధ ఓటు విప్లవం పుట్టిందని, అహంకారం కనుమరుగైందని తెలిపారు. మన విప్లవమో లేక చేసిన పాపాలో, ఉద్యోగుల కుటుంబాల ఉసురు తగిలో గత ప్రభుత్వం వెళ్లిపోయిందని. అంతటితో మనం గట్టెక్కాం అని అనుకుంటే పొరపాటే అని, ఇప్పటి ప్రభుత్వం మనల్ని అవమానించక పోయినప్పటికి, వేధించక పోయినప్పటికి న్యాయంగా మనకు అర్హత కలిగిన రాయితీలు, ఆర్థిక ప్రయోజనాలు, ఆర్థికేతర అవసరాల గురించి ఒక ఆలోచన చేయవలసి ఉందని తెలియచేసారు. ప్రతి ఒక సీపీఎస్ ఉద్యోగి ప్రతి సంవత్సరం ఏపీసీపీఎస్ ఈఏ అధ్వర్యంలో జరిగే బ్లాక్ డే సీపీఎస్ ఉద్యోగుల సదస్సు కి విజయవాడ లోని ప్రెస్ క్లబ్ వేదికగా సెప్టెంబర్ 1, 2024, ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగు సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీపీఎస్ ద్యోగులకు చీర్ల కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఏపీసీపీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, టీటీడీ ంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు జల్లా శివ ప్రసాద్, సీపీఎస్, స్టేట్ కౌన్సిలర్ లు భరత్ కుమార్, శ్రీకాంత్, గంట భరత్, సునీల్ కుమార్ యాదవ్, అంకయ్య, ఈశ్వర్ నాయక్, మస్తాన్ రావు, గుణ తదితరులు పాల్గొన్నారు.

# భువనేశ్వరి పీఠం పీఠాధిపతితో రెడ్డి వారి గురువారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భువనేశ్వరి పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ కమలానంద భారతి తిరుమల పర్యటన సందర్భంగా మార్గం మధ్యంలో ఏర్పేడు మండల కేంద్రంలో తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారడ్డి స్వామికి స్వాగతం పలికారు. స్వామివారికి శాలువా కప్పి సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షుడు నైనారు పున్నారావు. పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి. పార్లమెంట్ బీసీ ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి. మండల పార్టీ నాయకులు బాలాజీ గోల్డ్ మాన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలులో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం రామచంద్రపురంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పీజీ చంద్ర శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి ఆరాధన ఉత్సవాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. భగవాన్ వెంకయ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేష వస్త్రం సత్కరించి స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వామివారి అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు తులసి, వల్లం గోపి, సుబ్బారావు, కుందా మోహన్, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మూడోసారి కోరం లేక యాకశిరి స్కూల్ కమిటీ ఎన్నిక వాయిదా

**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలం యాకసిరి ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ ఎన్నిక శనివారం మళ్లీ వాయిదా పడింది. 3వ తరగతికి కోరం లేక వాయిదా వేసినట్లు ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ తెలిపారు. ఈనెల 8న నిర్వహించిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో కోరం లేక వాయిదా పడ్డ ఎన్నికకు 17వ తేదీ రెండోసారి ఎన్నికలు నిర్వహించగా 3,6వ తరగతులకు కోరం లేకపోవడంతో ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. శనివారం 3,6 తరగతులకు నిర్వహించిన ఎన్నికల్లో 3వ తరగతికి కోరం లేకపోవడంతో మూడోసారి ఎన్నికను వాయిదా వేసినట్లు తెలిపారు. అబ్జర్వర్‌గా మొలకల పూడి ప్రధానోపాధ్యాయులు ఏ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించన ఎన్నికల్లో 3వ తరగతికి కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ప్రకటించారు. మళ్లీ ఎన్నిక ఎప్పుడ నేది ప్రకటిస్తామన్నారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులను తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రలోభాలు, భయభ్రాంతులకు గురి చేయడంతో ఎన్నికల్లో పాల్గొనేందుకు హాజరైన తాము విద్యార్థులతో సహా వెను తిరిగి వెళ్లిపోయినట్లు కొందరు తెలిపారు. యాకసిరి స్కూల్ కమిటీ ఎన్నిక వాయిదాల పర్వం ఎన్ని రోజులు కొనసాగుతుందో చూడాలి.

# చిత్ర లేఖనం పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన పులి పోషిత

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి ఐఐటి ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన చిత్రకళ పోటీల్లో ఎంజీఎం స్కూల్ విద్యార్థులు పులి పోషిత ప్రథమ స్థానం సాధించారు. ఈ పోటీల్లో రాష్ట్రం నలుమూలలు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. దాదాపు 60 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మన కాళహస్తి విద్యార్థి అయినటువంటి పులి పోషిత కు ప్రథమ స్థానం రావడం మన ఊరికే గర్వకారణం. పోషితా విజయానికి ప్రోత్సహించిన ఎంజీఎం యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఇంట్లో పేలిన నల్లమందు-ఇద్దరు మృతి... అనాధైన బాలుడు

**- మృతి చెందిన నాలుగు పాడి ఆవులు - రూ. 20 లక్షల ఆస్తి నష్టం**





**గంగవరం, మేజర్‌న్యూస్:** ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మందు గుండు సామాగ్రి ఆకస్మికంగా పేలడంతో ముగ్గురు తీవ్రంగా గాయప డగా నాలుగు పాడి ఆవులు మృతి చెంది 20 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలో చోటుచేసు కుంది. వివరాల్లోకెళ్తే గంగవరం పంచాయతీ మారేడుపల్లి సమీపం లోని పశలమందలో నివాసం ఉంటున్న ఖాదర్ బాషా అనే టపాకా యల వ్యాపారి దండపల్లె పంచాయతీ జోగిండ్ల వద్ద టపాకాయల గోడౌన్ నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే భారీ ఎత్తున నల్ల మందును అక్రమంగా నిర్వహించు కోవ డంతో ప్రమాదవశాత్తు నల్లమందు పేలడంతో ఈ ప్రమాదం జరి గింది. ఈ ప్రమాదంలో ఖాదర్ భాషా తో సహా అతని భార్య రిహానా (35), కుమారుడు నవాజ్ భాష (5), తీవ్రంగా గాయపడగా తాను నివాసం ఉంటున్న ఇల్లు కుప్పకూలింది. విషయం తెలుసుకున్న గంగ వరం అర్బన్ సీఐ బొడ్డు ప్రసాద్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. తీవ్రంగా గాయపడ్డ భర్త భార్య కుమారుల పరిస్థితి విష మంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం ఖాదర్ భాషా, రిహానా మరణించడం వలన 5 సంవత్సరాల బాలుడు అనాధైనాడు. ఈమేరకు సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్వప్రయోజనాల కోసం అధికారాన్ని దుర్వినియోగం చేయకండి

**: గణపర్తి కిషోర్ నాయుడు**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** స్వప్రయోజనాలు,అవినీతి,అక్రమాలకు పేటెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని, ఉద్యోగస్తులను బెదిరించడం మాని,అభివృద్ధికి సహకరించి,సూచనలు,సలహాలు చేస్తే మంచిదని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు హెచ్చరించారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వైఎస్‌ఆర్సిపి ఎంపీటీసీలు, సర్పంచు లు ప్రవర్తించిన తీరుపై పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకుల తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి,ఘాటుగా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,స్థానిక శాసనసభ్యులు డాక్టర్



పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో క్రమశిక్షణ, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేశామని, పని చేస్తామన్నారు. అధికారం చేపట్టిన కొద్ది రోజులకే మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలను తొలగించి, అనైతిక చర్యలకు పాల్పడిన వైఎస్‌ఆర్సిపి తమను విమర్శించే స్థాయి కాదన్నారు. గతంలో తొలగించిన వారిని కొనసాగించేలా చర్యలు చేపట్టాలని అధికారులు కోరామన్నారు. తమ నాయకుడు ఆదేశాల మేరకు పోటీలో లేకపోవడంతో జడ్పిటిసి, ఎంపీటీసీలుగా కొనసాగుతున్న వైఎస్‌ఆర్సిపీ వారు నీతులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. గతంలోనూ, ప్రస్తుతం గ్రామ సభల ద్వారా పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న తమను విమర్శించే వారు ఐదేళ్లలో మండలంలో ఎంత మాత్రం అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమేనా అన్నారు. సర్పంచులను డమ్మీలు చేసి, 700 కోట్లకు పైగా ఇసుక, పకృతి సంపదను కొల్లగొట్టి దోపిడీ పాల్పడిన అవినీతి, అక్రమాలపై త్వరలో నిగ్గు తేలస్తామన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఉపేక్షించమని, సమగ్ర నివేదికతో త్వరలో చర్యలకు సిద్ధమవుతున్నట్లు కూడా చెప్పారు. ఆరూరు పంచాయతీ అనగొల్లపాలెం గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రెండున్న రేళ్లలో లక్ష రూపాయలు కూడా మంజూరు చేయలేదని టిడిపి ఆరూరు ఎంపీటీసీ భార్గవి విమర్శించారు. పార్టీలకతీతంగా పంచాయతీలు, గ్రామాల అభివృద్ధి ఉంటుందన్న ఆయన మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై కూడా త్వరలో తెలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ ఆరూరు భార్గవి, సర్పంచులు, పార్టీ మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# అశ్లీలతకు అడ్డుకట్ట వేస్తేనే మహిళలకు రక్ష



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సామాజిక మాధ్యమాల్లో నిత్యం దర్శనమిస్తున్న అశ్లీలతకు అడ్డుకట్ట వేస్తేనే సమాజంలో మహిళలకు రక్షణ ఏర్పడుతుందని క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఫౌండర్ కే. సుందర్ రాజన్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఓ ప్రైవేటు అకాడమీ కార్యాలయంలో శనివారం మహిళలపై లైంగిక దాడులు, సామాజిక మాధ్యాల్లో అశ్లీలతపై క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థిగా హాజరైన సుందర్ రాజన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను ఒకసారి పరిశీలిస్తే 2005లో సామాజిక మాధ్యమాల ప్రారంభం నుంచి అధికమయ్యాయని తెలిపారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లలో వస్తున్న అశ్లీల దృశ్యాలు, సమాచారం కారణంగా ప్రస్తుతం మహిళలపై ప్రస్తుతం లైంగిక దాడులు మరింత పెరిగాయనీ, పసికందుల నుంచి పండు ముదసళ్ల వరకు అత్యాచారాలకు గురయ్యారంటూ అందుకు సంబం ధించిన ఘటనలను ఉదహరించారు. అ మహిళల భద్రతకవసరమైన చట్టం, సామాజిక మాధ్యమాల్లో అశ్లీలతను అరికట్టడానికి 15 రోజుల ఉద్యమం చేస్తున్నామనీ, దేశ ప్రధానిని కలిసి విన్నవించునున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైను మర్యాద పూర్వకంగా కలిసిన కారిపాక సర్పంచ్



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున్ ను కారిపాకం సర్పంచ్ వేనాటి ఆనంద్, వేనాటి రామారావు, మాజీ ఎంపీటీసీ ఆర్ నవీన్ యాదవ్ శనివారం ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో పూలమాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఉద్యాన,వ్యవసాయ పంటల్లో డ్రిప్, స్ప్రింక్లర్ల ప్రాధాన్యత గురించి రైతులకు అవగాహన



**కుప్పం, మేజర్ న్యూస్:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ ఉద్యాన, వ్యవసాయ పంటలలో డ్రిప్, స్ప్రింక్లర్ల ప్రాధాన్యతను గురించి రైతులకు తెలిపారు. బిందు సేద్యం పరికరాలను 5 ఎకరాల లోపు ఉన్న చిన్న , సన్న కారు రైతులకు 90 శాతంతో ఒక్కో రైతుకు గరిష్ఠంగా 2.18 లక్షల రాయితీ. 5-10 ఎకరాల లోపు రైతులకు 70 శాతంతో ఒక్కో రైతుకు గరిష్ఠంగా 3.46 లక్షల రాయితీ వస్తుందని తెలిపారు. కుప్పం మండలంలోని రైతులందరూ సెప్టెంబరు మొదటి వారం లోపు వారి దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో కచ్చితంగా వారి పేర్లు నమోదు చేసుకోవాలి. జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ మాట్లాడుతూ రైతులు వారు వేసుకున్న పంటలను తప్పకుండా ఇ పంట లో నమోదు చేసుకోవాలి ఈ- పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ మొదలగు పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా శాశ్వత పందిళ్ళు వేసిన వారికి ఎకరాకు ఒక లక్ష రూపాయిలు, ప్యాక్ హౌస్ కొరకు 2 లక్షల రూపాయలు, ఫార్మ్ పాండ్(వ్యక్తిగత నీటి కుంటలు) కి 75000/- రూ.పూలు, మల్చింగ్ వేసుకున్న వారికి ఎకరాకు 16000/- రూ. సబ్సిడీ పండ్ల తోటలు వేసుకున్న వారికి 16000 రూపాయలు, పవర్ టిల్లర్లు, తైవాన్ స్ప్రేయేర్ల కు 40 శాతం రాయితీ టమోటా,వంగ, బీర, కాకర నారుకు రాయితీలు ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారుల తరఫున ఉద్యాన ఉపసంచాలకులు కోటేశ్వరరావు, వ్యవసాయ ఉపసంచాలకులు అన్నపూర్ణ దేవి,మండల ఉద్యాన అధికారిని డింపు ప్రియ శ్రీ, వింధ్య,వ్యవసాయ అధికారి ,ఎస్. అమృతవల్ల రైతు సేవ కేంద్రం సిబ్బంది, మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- చిత్తూరు డి ఎస్పీ సాయి నాథ్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతలకు విగాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ తెలిపారు. శనివారం తూర్పు డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో జరిగిన సాధారణ బదిలీలో భాగంగా నెల్లూరు మహిళా స్టేషన్ డిఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న ఆయనను చిత్తూరు డిఎస్పీగా బదిలీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా శనివారం చిత్తూరు డి ఎస్పీ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు.

## 26 న ఇస్కాన్ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్థానిక ఇస్కాన్ మందిరం నందు .. ప్రతి ఏడాది లాగే ఈనెల 26వ తేదీ ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తు న్నట్లు.. ఆలయ నిర్వాహకులు రేవతి ప్రభుదాస్, లీలా పారాయణ్‌లు పిలుపునిచ్చారు. శనివారం ఇస్కాన్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ భక్తులకు ప్రతి ఏడాది లాగే ఏ ఇబ్బంది లేకుండా దర్శన సౌకర్యం కల్పిస్తు న్నట్లు తెలిపారు.

## 28న రాష్ట్ర భూ సదస్సుకు తరలిరండి

**తిరుపతి సిటీ మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు భూ ఆక్రమణలపై సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి భూ సదస్సుకు భూ బాధితులు అందరూ పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు శనివారం స్థానిక బైరాగి పట్టెడలోనే సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు, భూ సమస్యలను పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అలాగే భూ దందాల పై విచారణ చేపట్టడం స్వాగతించదగిందని అన్నారు . భూములు కోల్పోయిన వారు దౌర్జన్యంగా లాగేసుకున్న భూ బాధితులు ఎన్నో ఏళ్లుగా పేదల నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు రానివారు అందరు కూడా 28వ తేదీ విజయవాడలో జరిగే భూ సదస్సుకు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే శివారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ జె విశ్వనాథ్, పంది చలపతి, నగర కార్యవర్గ సభ్యులు కే పద్మనాభరెడ్డి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వనవేణుగోపాల స్వామికి శనివారం విశేష పూజలు చేశారు. వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పాడి రైతులు తమ పాడి పశువుల నుండి పాలు తీసుకువచ్చి వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్య నిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఆకట్టుకున్న కృష్ణుడి వేషధారణలో చిన్నారులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ లక్ష్మి నరసింహ విద్యా సంస్థలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు వేషధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారులు నృత్యం చేస్తూ విద్యార్థులను ఆకట్టుకునే విధంగా నృత్య ప్రదర్శన చేశారు. విద్యా సంస్థల డైరెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు సూచించిన శాంతి సందేశం ప్రపంచ మంతా పాటించిన అప్పుడే శాంతి నెలకొల్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, పురుషోత్తం, వెంకటేష్, ఉపాధ్యాయులు, జమున, సౌమ్య, చంద్రప్రియ, కల్పన, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి సీఎంతోనే సాధ్యం



**ఓజిలి, మేజర్ న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క సీఎం నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , నగుటూరు తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ బెల్లం ప్రభాకర్ నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమనిసూళూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ తోని సాధ్యమని ఆయన అన్నారు. నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనండి

- నగరంలోని యాదవ సోదరుల పిలుపు



తిరుపతి రూరల్, మేజర్ న్యూస్: స్థానిక తుడా ఇందిరా మైదానంలో .. ఈనెల 26వ తేదీ ఉదయం ఏడు నుంచి రాత్రి 10 గంటలు వరకు కృష్ణాష్టమి వేడుకలు తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ సభ్యులు రాజేష్ యాదవ్, అన్న అనిత యాదవ్, శంకర్ యాదవ్ లు తెలియజేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మస్థలమైన.. ద్వారకాలోని మధుర ఆలయ నమూనాను సినీ తరహాలో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేసి .. తిరుపతి ప్రజలకు కనువిందు చేయనున్నామన్నారు. కృష్ణ నామ, భగవద్గీత, పారా యణం పాదయాత్ర , అన్న ప్రసాదాలు వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిలోని ఆరు నుంచి 14 సంవత్సరాల వయసుగల చిన్న పిల్లలు రాధాకృష్ణుల వేషధారణలతో రావలసి ఉందని పిలుపునిచ్చారు. సాయంత్రం ఉట్టి మహోత్సవం నాలుగున్నర గంటలకు ఏర్పాటు చేస్తున్నామని.. ఈ మహోత్సవంలో పాల్గొన్న చిన్న పిల్లలకు మూడు గ్రాముల ఉంగరాన్ని బహూకరిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో శీను యాదవ్ , కృష్ణ యాదవ్, ఉదయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రమణబాబు జన్మదిన వేడుకలు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మైథిలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధినేత రమణ బాబు జన్మదిన వేడకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మైథిలి హాస్పిటల్ ఆవరణంలో అన్నదా నం (ఆహార ప్యాకెట్లు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మణబాబును పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మైథిలి ఆసుపత్రి, రత్నమ్మ నర్సింగ్ కళాశాల అధినేతగా పేదలకు సేవలు అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్న ఎల్వి రమణబాబును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ వి రమణబాబు, డాక్టర్ మైథిలి కుమార్తె డాక్టర్ మన్విత హాసిని,మైథిలి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం స్థాపనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభలు విజయవంతం కావడం కూటమి ప్రభుత్వ మొదటి విజయమని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఆపార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి జరిగిన 13326 గ్రామసభలు విజయవంతం కావడంతో జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కాయన్నారు. తమ తమ గ్రామాల సమస్యల పరిష్కారాల కోసం ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయం, ఆలోచన, కార్యచరణ మేరకు దశాబ్దాల తర్వాత రాష్ట్రంలోని కొన్ని వేల గ్రామాలలో జరిగిన గ్రామసభల విశిష్టత,ప్రాధాన్యం, సాధికారతను నేటి యువత, ప్రజలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశం లో పీఓసీ మోహన్,నాయకులు నాగార్జున ఇమ్రాన్ సాయి కిరణ్ హరి, వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలి

- బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి



**చిత్తూరుఅర్బన్, మేజర్ న్యూస్:** నేటి విద్యార్థులకు సంప్రదాయాలు, సంస్కృతి, పండుగల గూర్చి అవగాహన కల్పించాలని బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి పేర్కొన్నారు. నగరంలోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ పాఠశాల ఆవరణలో కృష్ణాష్టమి వేడుకలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బాల కృష్ణుడిగా యశోదగా గోపికలుగా వివిధ వేషధారణలో వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. తదనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి గూర్చి విద్యార్థులు కొన్ని మంచి విషయాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల అధ్యాపక బృందం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తులసి నాదంకు గిడుగు జాతీయ పురస్కారం



**పలమనేరు, మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాదం నాయుడు గిడుగు జాతీయ పురస్కారానికి ఎంపిక అయినట్లు నిర్వాహకులు కళ రత్న బిక్కీ కృష్ణ ఆహ్వానంపంపారు. ఈనెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగే గిడుగు జయంతి వేడుకల్లో ప్రముఖుల చేత ఈ పురస్కారాన్ని అందుకుంటారన్నారు. తెలుగు భాషకు చేస్తున్న సేవలను గుర్తించి పురస్కారంఅందిస్తున్నట్లు తెలిపారు.

## మద్యం స్వాధీనం-వ్యక్తి అరెస్ట్



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** అక్రమంగా ఆటోలో కర్ణాటక మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి నట్లు పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక మండలంలోని మాదనపల్లి పంచాయతీ చీమనపల్లి వద్ద అక్రమ మద్యం రవాణా సమాచారంతో పుంగనూరు కి చెందిన నిసార్ అహ్మద్ అనే వ్యక్తి ఏపీ 03టిఈ7734 నెంబరు ఆటోలో 50 టెట్రాకర్ణాటక మద్యం పాకెట్లను అక్రమంగా తరలిస్తుండగా కేసు నమోదు చేసి అతని అరెస్టు చేసి ఆటో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సహదేవి తెలిపారు.

## హిటాచి వాహనంపై బండరాయి పడి యువకుడు మృతి



**గుడిపాల, మేజర్ న్యూస్:** చెన్నై బెంగళూరు జాతీయ ఎక్స్ప్రెస్ జాతీయ రహదారి పనుల నిమిత్తం చీలాపల్లి వద్దగల అరుల్ పురం వద్ద హిటాచి వాహనంలో విధి నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు బండరాయి హిటాచి పై పడి ఉత్తరప్రదేశ్ కు చెందిన బాలందర్ అతని వయసు సుమారు24 సంవత్సరాలు అక్కడక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు .ప్రమాదంపై అతని తమ్ముడు దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## టీడీపీ జెండా కట్టవద్ద అన్నదానం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రజా నాయకుడు, మానవతా వాది, తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయ కులు, బోయకొండ గంగమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ గువ్వల కృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఆయన్ను స్మరించు కుంటూ తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెవద్ద ఆయన చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆవుల రామచంద్ర, నాగరాజు రెడ్డి, యువనాయకులు పవన్, ప్రతి గ్రామపంచాయతీ నుండి తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ సంక్షేమ కమిటీ సభ్యుల సమావేశం

**ఎస్సీ, ఎస్టీల సమస్యలు, పరిష్కార మార్గాలే అజెండాగా కొనసాగిన సమావేశం**

**సమావేశానికి హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ సంక్షేమ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీల సమస్యలు, పరిష్కార మార్గాలే అజెండాగా ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు, టిడిపి పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఆ కమిటీ సభ్యుని హోదాలో ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ సంక్షేమ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. కాగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎన్డీఏ కూటమి సర్కార్, వారి సమస్యలు, పరిష్కార మార్గాలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యం లోనే ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ సంక్షేమ కమిటీ సభ్యులు సమావేశమై ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి తీసుకోవలసిన చర్యలు, వారికి ప్రభుత్వం ఏ మేరకు మేళ్ళ చేయగలదో అన్న అంశాల పై సమీక్షించారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ ఎస్టీలకు ఏ మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ను వర్తింప చేస్తున్నారు. ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ఆయా శాఖల్లో రోస్టర్ విధానం అమలవుతోందా. లేద అన్న విషయాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వివరాలను సేకరించి, దానికి అనుకూలంగా ప్రణాళికను సిద్ధం చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించినట్లు చిత్తూరు ఎంపి ప్రసాద రావు తెలిపారు. మరీ ముఖ్యంగా బ్యాంకుల్లో ఎస్సీ ఎస్టీలకు సంబంధించి రుణాలు తప్పకుండా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసిన ప్రసాద్ రావు, రుణాలు పొందిన ఎస్సీ, ఎస్టీలు ఎంతమంది ఉన్నారు. వీరిలో ఎంత మంది రుణాలు చెల్లించి, ఉన్నారు. ఇంకెంత మంది రుణాలు చెల్లించనివారు ఉన్నారు. అవి ఏదశలో ఉన్నాయి. రుణాలు పొందిన వారికి ఏ మేరకు వడ్డీని వర్తింపజేస్తున్నారు అన్న అంశాలను బ్యాంకుల నుంచి సమగ్రమైన సమాచారాన్ని సేకరించి, అందుకు అనుకూలంగా కార్యాచరణను రూపొందించుకుంటామన్నారు. అదే సమయంలో ప్రజా సంక్షేమం కోరి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరువ చేయాలని, ప్రభుత్వ ఆశయాన్ని గౌరవించాలని బ్యాంకుల యాజమాన్యానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# అధికారులు బాధ్యతగా పనిచేయండి : ఎంపీపీ

**టీడీపీ నాయకుల ఏకపక్ష నిర్ణయాలపై సర్వసభ్య సమావేశంలో జడ్పీటిసి, ఎంపీటీసీల ధ్వజం**




**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నివారణా చర్యలు చేపట్టాలని, అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని శ్రీశక్తి భవనంలో ఎంపీడీవో షాలెట్ ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన ఆయా శాఖల అధికారులు నిర్వహించిన సమీక్ష సందర్భంగా పలు అంశాలపై అధికారులను జెడ్పిటిసి చిప్పల వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పలు సమస్యలపై ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికారులు టిడిపి నాయకుల ఏకపక్ష నిర్ణయాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలను తొలగించి ఇబ్బందులు గురి చేయడాన్ని తప్పు బట్టారు. అధికారులు ఏ కారణాలతో వారిని తొలగించారో రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని, నిలదీసి వాగ్వాదానికి దిగారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అధికారులే అధికార పార్టీ నాయకులతో అంటకాగి అన్యాయం, అక్రమాలను ప్రోత్సహిస్తుండడం హేయమైన చర్య అన్నారు.అంతకు ముందు ఆయా శాఖలపై సమీక్ష నిర్వహించిన అధికారుల దృష్టికి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సభ్యులు కోరారు. సర్వసభ్య సమావేశానికి వరుసగా గైర్హాజరవుతున్న అధికారులపై చర్యలు చేపట్టాలని నోటీసులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బివి రమణయ్య, తహసిల్దార్ ఐవి ప్రసాద్,అన్ని శాఖల అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# అడవిలోకి చొరబడుతున్న 10మంది అరెస్టు

**7 పిడి లేని గొడ్డళ్ళు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అలిపిరి రోడ్డు మార్గంలో చెర్లోపల్లి వద్ద శేషాచలం అడవుల్లోకి ప్రవేశిస్తున్న 10మందిని అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి 7 పిడిలేని గొడ్డళ్ళు, వారు ప్రయాణించిన కారు, ఒక మోటారు సైకిల్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్పీ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ కె.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టీ.విష్ణువర్ధన్ కుమార్ టీమ్ తిరుపతి అర్బన్ అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం అలిపిరి రోడ్డుమీద చెర్లోపల్లి వద్ద కొంతమంది కారులో దిగుతున్నారు. వారిని సమీపించి చుట్టుముట్టగా, వారు ఎర్రచందనం కోసం అడవుల్లోకి వెళుతున్నట్లు తెలిసింది. దీంతో వారిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి 7పిడిలేని గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన బాబు(30), బాల మురుగన్(27), ప్రభు(31), కందస్వామి(24), రమేష్(30), కృష్ణ మూర్తి (45), మణికంఠ (20), కార్తీ (27), రామ్ కుమార్ (31) రజనీకాంత్ (28)లుగా గుర్తించారు. పారిపోయిన ఒకరి కోసం గాలిస్తున్నారు. వీరిని టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.



# అక్టోబరు 4 నుండి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

**భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు**

**టీటీడీ ఈఓ శ్యామలరావు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, పురటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. అన్నివిభాగాల అధికారులు, జిల్లాయంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మంలతో కలిసి టీటీడీలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఈవో సమీక్ష నిర్వహించారు.అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ, అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రోజుల్లో అక్టోబరు 4న ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. **బ్రహ్మోత్సవాల ముఖ్యాంశాలు...** ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7నుండి 9గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. గరుడవాహనసేవ సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమవుతుంది. భక్తుల రద్దీ దృష్ట్యా తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేయడం జరిగింది.సుమారు ఏడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడం జరుగుతుంది.టిటిడి నిఘా, భద్రతా సిబ్బంది, జిల్లా పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు. గరుడసేవకు ప్రత్యేకంగా అదనపు భద్రత. నిత్యం కామన్ కమాండ్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షణ. వార్షిక బ్రహ్మోత్సవాల దృష్ట్యా తిరుమల, తిరుపతిలలో పలు ఇంజినీరింగ్ పనులు చేస్తున్నాం.భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, వాహనసేవలు వీక్షించేందుకు మాడ వీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు. అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు కాటేజి దాతలకు గదుల కేటాయింపు ఉండదు. తిరుమలలో గదుల లభ్యత తక్కువగా ఉన్నందున, తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరుతున్నాం. కల్యాణకట్ట, ఇతర మినీ కల్యాణకట్టలలో క్షురకులు నిరంతరాయంగా భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి, అదనపు సిబ్బంది ఏర్పాటు, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, కంపార్ట్‌మెంట్లు, క్యూలైన్లలో అన్నప్రసాదం, పాలు, అల్పాహారం వితరణ, తిరుమలలోని అశ్విని ఆసుపత్రి, వైకుంఠం క్యూకాంప్లెక్సుల్లోని వైద్య కేంద్రాలు, డిస్పెన్సరీలతోపాటు పలు ప్రథమ చికిత్స కేంద్రాలు, మొబైల్‌క్లినిక్, అంబులెన్సులు ఏర్పాటు. 4,000 మంది శ్రీవారి సేవకులు, తిరుమలలోని అన్ని విభాగాల్లో భక్తులకు సేవలందిస్తారు.శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్ ద్వారా వాహన సేవల ప్రత్యక్ష ప్రసారం. ఫొటో ఎగ్జిబిషన్, ఫలపుష్ప ప్రదర్శన శాల, ఆయుర్వేద, శిల్ప ప్రదర్శనశాలలు ఏర్పాటు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఇతర ధార్మికప్రాజెక్టుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి కళాబృందాలతో వాహనసేవల్లో ప్రదర్శనలు. అక్టోబరు 8న గరుడసేవ సందర్భంగా ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకల రద్దు. అలిపిరి పాత చెక్‌పోస్టు, శ్రీవారిమెట్టు వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ఏర్పాటు.జిల్లా, పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు చక్కటి సేవలందించేందుకు టిటిడిలోని అన్ని విభాగాలు సిద్ధమవుతున్నాయని వివరించారు. అంతకు ముందు ఈఓ ఇంజినీరింగ్ పనులు, అన్నప్రసాదం, దర్శనం, వసతి, పోలీసు, కళ్యాణకట్ట, రవాణా, హెచ్‌డిపిపి, ఉద్యాన వనం, వైద్యం, ఆరోగ్యం, శ్రీవారి సేవకుల సమన్వయంతో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఎఫ్ఎసిఎవో బాలాజి, సిఈ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, వివిధ శాఖాధిపతులు, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## ఘనంగా వెంకయ్య స్వామి ఆరాధనోత్సవం

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటి పరిధిలోని మన్నారు పోలూరులో ఉన్న వెంకయ్యస్వామి ఆలయంలో శనివారం ఆరాధననోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పుష్పలకారణాలు చేసి హారతులు ఇచ్చారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ తన అనుచరులతో కలిసి వెంకయ్య స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద జరిగిన అన్న ప్రసాదాలు కార్యక్రమంలో ఆకుతోట రమేష్ పాల్గొనడం జరిగింది,పెద్ద సంఖ్యలో భగవాన్ వెంకయ్య స్వామి భక్తులు ఈ ఆరాధనోత్సవాలలో పాల్గొని అన్నప్రసాదాలు సేవించారు.



## రెండవ రోజు రోడ్డు ఆక్రమణల తొలగింపు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలో గుండా వెళ్తున్నటువంటి పుంగనూరు-పులిచెర్ల రహదారి విస్తరణకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు జరిగాయని, సర్వే నెంబర్ 210లో ఆక్రమణలు తొలగించాలని చౌడేపల్లికి చెందిన చెన్నరాజయ్య శెట్టి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త లో పిర్యాదు చేయగా విచారణ చేపట్టిన లోకాయుక్త తక్షణం ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సదరు ఆక్రమణదారులకు ఇటు రెవిన్యూ అధికారులు, అటు రోడ్లు భవనాల శాఖ అధికారులు ఒక వారం లోపల ఆక్రమణలను స్వచ్ఛందముగా తొలగించుకోవాలని చెప్పారు. ఐతే వారికిచ్చిన గడువు దాటినది.కావున శుక్రవారం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అండ్ తాహాశిల్దార్ సమక్షంలో ఆక్రమణలు తొలగించారు.ఈ కార్యక్రమం రెవిన్యూ,రోడ్లు భవనముల శాఖ సంయుక్త ఆద్యర్యంలో మార్కింగ్ వేసి ఆక్రమణలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్‌బి అధికారులు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ నాయక్, మండల సర్వేయర్ గుణశేఖర్, సర్వేయర్లు పద్మజ,చంద్రశేఖర్, నీలిమ, శారద, మధుసూధన్ రెడ్డి, మోహన్, మురళీ, గ్రామరెవిన్యూ అధికారులు మల్లికార్జున రెడ్డి, అశోక్ రెడ్డి, గుర్రప్ప, పురుషోత్తం, దేవకుమార్, రాజన్న, జ్యోత్స్న, గ్రామ రెవిన్యూ సహాయకులు భాస్కర్‌రెడ్డి రత్న, సుమంత్, సావిత్రి, మల్లికార్జున, రాజన్న పాల్గొన్నారు.




## ఐకాన్ సోక్రటీస్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి బైరాగి పట్టెడ సమీపంలో ఉన్న ఐ కాన్ సోక్రటీస్ పాఠశాలలోశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, రాధా గోపికల వేషధారణతో అలరించారు. విద్యార్థులు శ్రీకృష్ణుని గీతాలతో నృత్యాలతో హరే కృష్ణ నామస్మరణతో పాఠశాలలో రెండు రోజులు ముందుగానే పండగ వాతావరణం నెలకొన్నది. పాఠశాల మొత్తం కృష్ణుని దేవాలయంలా మారిపోయింది. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు పోటీలుపడ్డారు. ఈ కార్యక్రమంలో సోక్రటీస్ ఐకాన్ నిర్వాహకులు ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.




## పురవీధుల్లో ఊరేగిన కానగలమ్మ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పంచాయతీ బోడి బాపనగుంట సమీపంలో వెలసిన కానగలమ్మ ఆలయంలో తిరునాళ్ల పురస్కరించుకొని శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, మధ్యాహ్నం ఆలయం వద్ద హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో పూరేగించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పువీధి, పడమటవీధి యాదవులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ సీబీఐ జేడీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని మాజీ సీబీఐ జేడీ వీవీ.లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థారసాధాలు అందచేసారు. ఆలయం వెలుపల మీడియాతో మాజీ సీబీఐ జేడీ వీవీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని కోరునట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతాయాన్నారు. ప్రజాభివృద్ధికి అందరూ కలసి పనిచేద్దామని తెలిపారు.



## బడి మానేసిన వారికి మళ్లీ చదువుకునే సువర్ణ అవకాశం

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** బడిమానేసిన వారికి మళ్లీ చదువుకునే సువర్ణ అవకాశం ఓపెన్ స్కూల్ స్టడీ ద్వారా చదువు కొనసాగించే అవకాశం ఉందని ఎంఈఓ కృష్ణయ్యవెల్లడించారు. శనివారం తిరుపతి డిఈఓ ఆదేశాల మేరకు కార్యాలయంలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, వెలుగు ప్రాజెక్టు సిబ్బందికి “ఓపెన్ స్కూల్ స్టడీ” అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 5, 6, 7, 8, 9 తరగతులు చదివి అనివార్య కారణాలవల్ల బడి మానేసిన వారెవరైనా మళ్లీ చదువు కొనసాగించేందుకుఅవకాశం ఉంటుందన్నారు. వీరు ఓపెన్ స్కూల్ స్టడీ ద్వారా 10వ తరగతి పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. అదేవిధంగా10 ఉత్తీర్ణత అయిన వారు ఇంటర్ ఫెయిల్ అయినవారు రెండేళ్ల ఇంటర్ కోర్సును పూర్తి చేసేందుకు అర్హులని తెలిపారు. టెన్త్, ఇంటర్ పరీక్షలు రాయ దలచుకున్నవారు ఇంటి వద్దనే ఉండి పరీక్షలు రాసి, ఉత్తీర్ణత అయిన వారు వివిధ కోర్సుల్లో చేరిచదువు కొనసాగించి,ఉన్నత చదువులకు వెళ్లేందుకుఅర్హులు అని చెప్పారు. ఓపెన్‌స్కూల్ స్టడీలో చారదలుచుకున్నవారు మండల విద్యా శాఖ కార్యాలయంలోసంప్రదించి, అడ్మిషన్లు పొందవచ్చని వెల్లడించారు. ఈ సదవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకొని, చదువు కొనసాగింపుకు మంచి అవకాశం అని తెలియజేశారు. హాజరైన అభ్యర్థులందరూ ఓపెన్ స్కూల్ స్టడీ గురించి బడి మానేసిన డ్రాప్ అవుట్ విద్యార్థులందరికీ అవగాహన కల్పించి అడ్మిషన్లు చేసే విధంగా సహకరించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఏ కొల్లు హైస్కూల్ హెచ్ఎంనరసింహులు, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ పార్వతి, వెలుగు ఏపీఎం పద్మావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, ఆశ కార్యకర్తలు, అంగనవాడి టీచర్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.




## ఐఐటి పోటీల్లో శేషసాయి విద్యార్థులు ప్రతిభ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి ఐఐటి వాళ్ళు స్పేస్ వేడుకలు పురస్కరించుకొని డ్రాయింగ్, క్విజ్, వైజ్ఞానిక ప్రదర్శనలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్ర నలు మూలల నుంచి సుమారు1200మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో శేషశాయి విద్యార్థులు కూడా పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన ఫలితాలను శనివారం ప్రకటించారు. వీరిలో 9వ తరగతి చదువుతున్న యశశ్విని డ్రాయింగ్ ద్వితీయ బహుమతిని, 7వతరగతి చదువుతున్న వెంకట సహిష్టు వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ బహుమతిని కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డైరెక్టర్ డాక్టర్ రమేష్, సన్నద్ధత చేసిన కరస్పాండెంట్ ఎంఎన్.ఇంద్రజిత్, ఏఎస్ఓ బానుమూర్తి, వి.ఏసుపాదం, కెఎస్.మహాలక్ష్మి ఎంతో కృషి చేశారు. ఏ.సుబ్బయ్య, డి.జయప్రకాష్, కె.మనోజ్, ఎన్.శారదా నరసింహన్ గెలుపొందిన బహుమతులు అందుకొన్న విద్యార్థులను అభినందించారు.



## ఎమ్మెల్యేని కలిసిన తెదేపా నాయకులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయ్‌శ్రీ, పార్ధ సారధిని మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు సూళ్లూరుపేట పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చెంబేడు గ్రామానికి నాయుడుపేట, శ్రీకాళహస్తి నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజయ్‌శ్రీని కోరారు. అదేవిదంగా చెరువు కట్ట సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు మస్తాన్‌రెడ్డి, మల్లిరెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు విద్యా కమిటీ చైర్మన్ పాలచురు గిరి యాదవ్, నాయకులు నాగార్జున, బషీర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ వెంకటరమణ స్వామికి ప్రత్యేక పూజలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు నందు కోనేటి వద్ద వెలసి ఉండు కళ్యాణ వెంకటరమణ స్వామి వారికి మూడవ శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది పూజారులు ఉదయం ఐదు గంటల నుండి అభిషేకాలు తిరుమంజనం చేయడం జరిగింది భక్తులకు దర్శనం నిమిత్తం గరుడ వాహనాన్ని ప్రత్యేక పూలమాలలతో ఏర్పాటు చేయడం జరిగింది ఉపవాసంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. 1500 మంది భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్నదాత ఏసుదాస్ టెంపుల్ ఇన్స్పెక్టర్ మహేంద్ర బాబు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విషాదంతో ఇలావంతుని వధ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలంలోని యన్ఆర్.కమ్మపల్లి మహాభారత ఉత్సవాలలో శనివారం రాత్రి ఇలావంతుని వధ భక్తులకు విషాదం కలిగించింది. అర్చకులు హరి ఆచార్యులు ద్రౌపతి సమేత పాండవులకు శ్రీకృష్ణకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అరవింద ఆచారి దివంగత అర్చకులు బ్రహ్మర్షి వెంకటనమాచారి శిష్యబృందం గణాచార్యుడు భటాచార్యులు దేవతను అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఇలా వంతుని విగ్రహాన్ని తీర్చిదిద్దారు. కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనున్న నేపథ్యంలో ఎగరోమాలు కలిగిన వీరున్ని ఎవరు బలిస్తే వారికి విజయం ప్రాప్తిస్తుందన్న కారణంగా భీముని కుమారుడు మహాబలవంతుడైన ఇలావంతుడ్ని బలి చేయడానికి సంకల్పించటం, అయితే తనకు మహాసంగ్రామం చూడాలని కోరికగా. ఉందని ఇలావంతుడు తెలపగా, సంగ్రామం జరిగే అన్ని రోజులు మనోనేత్రంతో సంగ్రామం చూసే విధంగా శ్రీకృష్ణుడు ఆశీస్సులు ఇవ్వటం, ఇలావంతుని తల కురుక్షేత్రం జరిగే వైపుకు తిప్పటం. ఇలావంతుని తల్లి ఉళూచి తన కుమారుడి వధను తెలుసుకొని విషాదవదనంతో బాధపడటం వంటి ఘట్టాలను పాత్రధారులు చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా కుటుంబ యన్ఆర్.కమ్మపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిత్తూరు శ్రీనివాస్‌యాదవ్, జయలక్ష్మీ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పగటిపూట సీతాలక్ష్మి భాగవతారిణి శ్రీకృష్ణ రాయబారం పద్యాలను చక్కగా ఆలాపించారు కురుక్షేత్ర మహా యుద్ధాన్ని వీనుల విందుగా వర్ణించారు మహా యోధుడు అభిమన్యుడు పద్మవ్యూహంలో చిక్కుకుని మృతి చెందిన సంఘటనను గానం చేశారు. రాత్రి శ్రీకృష్ణ రాయబారం, కురుక్షేత్రమహాయుద్ధం, పద్మ వ్యూహంలో అభిమన్యుడు మృతి చెందటం యోధాను యోధులందరూ సంహరిం చబడటం, కురుచక్రవర్తి 99 మంది అన్నదమ్ములను పోగొట్టుకొని దుర్యోధనుడు ఏకాకిగా మిగిలిపోవడం వంటి ఘట్టాలను శ్రీ వెంకటేశ్వరకళానాట్య మండలి వారు ప్రదర్శిం చారు. ధర్మకర్త రమేష్ బాబు రవికుమార్ గ్రామ పెద్దలు,ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. పులమనాయుడు కండ్రిగకు చెందిన దుర్గా నాయుడు కుమారుడు జయచంద్ర నాయుడు, కేశవ నాయుడు కుటుంబ సభ్యులు భక్తులకు మూడు పూటలా అన్న ప్రసాద వితరణ చేశారు.



## సిఐటియు ప్రాజెక్ట్ నూతన కమిటీ ఏర్పాటు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన అంగన్వాడీ ప్రాజెక్ట్ జనరల్ బాడీ సమావేశానికి ప్రాజెక్టు పరిధిలోని ఎస్ఆర్ పురం, కార్వేటి నగరం, వెదురుకుప్పం మండలాలలోని 9 సెక్టార్ల అంగన్వాడీలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు వాడ గంగరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా లివాడగంగరాజులి మాట్లాడుతూగతంలో 42 రోజుల నిరవధిక సమ్మెలో గత ప్రభుత్వం మినిట్స్ లో ఇచ్చిన హామీలను సమ్మెకు మద్దతు తెలిపిన ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడి యాప్ ను రద్దుచేసి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు. అనంతరం కార్వేటినగరం ఏకగ్రీవంగా ప్రాజెక్టు నూతన కమిటీ చేశారు. కమిటీ అధ్యక్షురాలు విజయ, ప్రధాన కార్యదర్శి మమత, కోశాధికారిణి లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యక్షులు భానుమతి, సుమలత సహాయ కార్యదర్శులుగా రెడ్డమ్మ, వనజాక్షి తో పాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## బంగారమ్మ ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో దృతీయ పుష్కర మహా కుంభాభిషేకంలో భాగంగా శనివారం ఉదయం ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, పరివరదేవత హెూమం, ప్రధాన హెూమం, మూర్తి హెూమం, మహా పూర్ణాహుతి, కుంభ ప్రదక్షణ దశ దానాలు, యాత్ర దానం, వ్యాస పూజ, వింబ కలిసా న్యాసము, సమముహూర్తానికి, కుంభాభిషేకం, మంగళ ద్రవ్య దర్శనం, గో దర్శన, కన్యాదర్శనం, యజమాన దంపతులకు వేద ఆశీర్వాదం, అమ్మవారిని ప్రత్యేకంగా డబ్బులతో అలంకరించి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. పండితులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని సిడీ కండ్రిగ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి గణేష్ వనజ, వారి కుమార్తె లోహిత పదవ జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, మరియు కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందస్వామి, నడిపి రెడ్డి, కుప్పారెడ్డి, శ్రీనివాసులు, రవి రమేష్ వరాలు రెడ్డి, వృద్ధులు పాల్గొన్నారు.

## టూ టౌన్ సీఐ వెంకటేశ్వర్లకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం టుటౌన్ పోలీసు స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లునీ తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్. అధ్యక్షులు. యం.సుబ్బయ్య. పార్లమెంటు మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జిలానిబాష, పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ కరిమ్ బాష, పట్టణ యువత ఉఫాధక్షులు వి.సిద్దులయ్య కలసి ఘనంగా దుశ్శాలవాతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం డీ ఎం పురం పంచాయతీలో ఉన్న డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని రిటైర్డ్ టీచర్ సుబ్రమణ్యం తెలిపారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో 5000రూపాయల విరాళం అందించారు. పాఠశాల ఆవరణలో గల గాంధీజీ, నెహ్రూ, సర్వేపల్లి, అబ్దుల్ కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అంబేద్కర్, భారత దేశం, ఆంధ్ర ప్రదేశ్ మరియు గ్లోబు సిమెంట్ నమూనా విగ్రహాలు తయారు చేసి ప్రతిష్టించిన రిటైర్డ్ టీచర్ సుబ్రమణ్యం ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఉపాధ్యాయులు బాగా కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య చెట్టి,వెంకటరమణయ్య, డిల్లి బాబు, వ్యాయమ ఉపాధ్యాయులు తిరుమల రాజు, రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీలంటే అంత చులకనా!

**- మా పొలాన్ని వాళ్ళ పొలం లోకి కలుపుకున్నారు**

**- సెంటర్ ఫర్ ఆక్ష్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీని ఆశ్రయించిన బాధితులు**



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** జిల్లాలోని,పెద్దపంజాణి మండలం, అప్పినపల్లి గ్రామం,షికారిపాళ్యంకి చెందిన యస్టి లకు చెందిన భూముల పై అప్పినపల్లి గ్రామానికి చెందిన ఏ.లక్ష్మన్న కుమారుడు ఏ.రామకృష్ణ యస్టి కులస్తులకు చెందిన ఈశ్వర్ సింగ్ భూముల మీద కన్నేసి వ్యవసాయ బావిని పూడ్చివేసి,భూములకు సంబందించిన గట్లు పూర్తిగా తొలగించి,భూములను ఆక్రమించుకున్నాడు. ఆక్రమణను అడ్డుకోవడానికి వెళ్ళిన ఈశ్వర్ సింగ్, ఆయన తల్లి గంగులమ్మ,శ్రావణి లు అడ్డు వెళ్తే వాళ్ళను కొట్టి,మహిళలు అని చూడకుండా బట్టలు చింపివేసి,ఈడ్చుకుంటూ అర్ధనగ్నంగా మార్చి కొట్టడం జరిగింది,భూమిని ఆక్రమించుకొని అందులో మహాగని చెట్లు నాటియున్నాడు. 17-06-2024 వ తేదిన రామకృష్ణ మరోసారి ఈశ్వర్ సింగ్ భూములను ,గట్లు పూర్తిగా దున్నివేశాడు. ఇదేమని రామకృష్ణ ను అడుగగా మీ భూములను వదిలి పోండి,లేకపోతే మీ పైన కేసులు పెట్టించి ఖాళీచేయిస్తాను అని అన్నాడు. ఆ మరుసటి రోజు 18-06-2024 నాడు తమ భూమిలో పనిచేసుకుంటున్న సమయం లో రామకృష్ణ,ఆయన సోదరుడు ఆంజప్ప (బాబు),సురేష్(బుజ్జి),రామకృష్ణ భార్య కమల,ఆంజప్ప భార్య సునందా లు పొలం వద్దకు వచ్చిఈశ్వర్ సింగ్ ను,ఆయన కుమార్తె శ్రావణి ని,ఆయన తల్లి గంగులమ్మ లపై దాడిచేశారు. ఈ దాడివిషయమై శ్రావణి పెద్దపంజాణి పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు ఏమాత్రము పట్టించుకోకుండా రామకృష్ణ ఇచ్చిన పిర్యాదును యఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. శ్రావణి,ఈశ్వర్ సింగ్ ఇచ్చిన పిర్యాదును ఎందుకు పట్టించుకోలేదు అని అడిగితే పెద్దపంజాణి పోలీసులు ఇంకోసారి పిర్యాదు అని వస్తే బొక్కలో వేసి మక్కిలు ఊడదీస్తాను అంటూ మాట్లాడినారు. ఇక చేసేది ఏమి లేక రిజిష్టర్ పోస్ట్ లో కూడా పిర్యాదు చేస్తే పట్టించుకోలేదని శ్రావణి,ఈశ్వర్ ససగ్ వాపోయారు. పోలీసులు నమోదు చేసిన యఫ్.ఐ.ఆర్ నందు ఏ1 గా పి.సుబ్రమణ్యం తండ్రి చిన్నవెంకటప్ప అని నమోదుచేశారు. ఆ పేరుగల వ్యక్తి ఆ గ్రామం లోనే లేకపోవడం గమనార్హం. అంటే రామకృష్ణ పోలీసులను ఎంతలా మభ్యపెట్టి నాడో మనకు ఇట్లే అర్థమౌతుంది. ఐతే ఈ సమస్య పై శ్రావణి మానవ హక్కుల సంఘానికీ,జాతీయ యస్టి కమీషన్ కు పిర్యాదు చేశారు. అక్కడినుండి వచ్చిన ఆదేశాల మేరకు పోలీసులు విచారణ చేయకుండా రామకృష్ణ ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ఆయనకు అనుకూలంగా విచారణ చేశారు. కావున యస్సి,యస్టి సంఘాలు,స్వచ్ఛంద సేవా సంఘాలు ఈ సమస్య పై దృష్టి సారించాలని. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా న్యాయం మరుగున పడి,అన్యాయస్తుల వైపు అధికారులు కొమ్ముకాస్తున్నారని, ఈశ్వర్ సింగ్,శ్రావణి ఆరోపిస్తున్నారు. ఈ సమస్య పైన చౌడేపల్లి లో గల సెంటర్ ఫర్ ఆక్ష్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ రి.నెం:133/2024 అధ్యక్షురాలు ఉత్తరాది గీత ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షురాలు ఉత్తరాది గీత మాట్లాడుతూ ఈ విషయం పైన పెద్దపంజాణి తాహశిల్దార్ తో మాట్లాడి సంఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు న్యాయం చేస్తామని ఆవిడ అన్నారు.

### బైక్ ను ఢీ కొట్టిన లారీ

## ఒకరు దుర్మరణం



**ఓజిలి, మేజర్ న్యూస్ :** ఓజిలి మండలం లోని రాజుపాలెం 16 వ నంబర్ జాతీయ రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద ప్రధాన రహదారిపై శనివారంద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఒక వ్యక్తిఅక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఓజిలి గ్రామానికి చెందిన గోనుపల్లి రవిచంద్ర (36) అనే మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చిన్ననాటి నుంచి కూలి నాలి చేసుకుంటూ కుటుంబ పోషణ చేస్తున్నారు. ఇటీవలే ఒక ప్రైవేట్ కంపెనీలో లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఈ కుటుంబ యజమాని మరణ వార్త విన్న భార్య, పిల్లలు, తల్లిదండ్రులు శోకసముద్రంలోకి మునిగిపోయారు. చిన్నపిల్లలను ఎలా పోషించాలో తెలియక భార్య, ఆర్తనాదాలతో చోపరులను కంటతడి పెట్టించింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఓజిలి ఎస్ఐ రవిబాబు లారీ చక్రాల కింద ఇరుక్కున్న రవిచంద్ర మృతదేహాన్ని పోలీసుల సహాయంతో బయటకు తీయించి శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓజిలి ఎస్ఐ రవిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడుకి అభినందనలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్లో జడ్జ్ ధర్మారావు కుమారుడు నిహాంత్ సెకండ్ క్లాస్ చదువుతున్నాడు. శ్రీకాళహస్తి నుంచి అనకాపల్లికి బదిలీ అయిన సందర్భంలో జడ్జ్ ధర్మారావు దంపతులు మర్యాదపూర్వకంగా ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో 10 ఎకరాల పచ్చని చెట్ల మధ్య ఎంజీఎం స్కూల్ని స్థాపించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి సిబిఎస్ఈ స్కూల్ ని ప్రారంభిస్తున్నందుకు ఈ ప్రాంత ప్రజల అవసరాలకై వైద్యం కొరకు హాస్పిటల్ ని స్థాపించి, శివ భక్తులకు ఎంజీఎం హెూటల్ నిర్మించి ఎంజిఎం పరిశ్రమను ఏర్పాటు చేసి వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి జన్మభూమికి సేవ చేస్తున్న అందులకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడుని ప్రత్యేకంగా అభినందించారు.

## ఏపీ మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తిరుమల పర్యటన తిరుగు ప్రయాణంలో తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం లాంజిలో వారితో ప్రత్యేకంగా భేటీ నూతన మద్యం పాలసీ ప్రజలకు అనుకూలంగా ఉండాలని కోరడం జరిగింది. నూతన ఉచిత ఇసుక పాలసీ ప్రజలకు ఉపయోగకరంగా పెట్టాలని మంత్రిని విజ్ఞప్తి చేయడం జరిగింది. పలు రాజకీయ అంశాలు ప్రభుత్వంలో బీసీలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది.



## పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** మండలంలోని కుప్పం బాదురు పశువైద్యశాల పరిధిలోని సికె పల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలో శనివారం పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలను సికేపల్లి సచివాలయ పశు సంవర్ధక సహాయకులు తారక రామా సిద్దు వేశారు. నాలుగు నెలల పైబడి ఏడు నెలలు పూర్తవుతున్న పేగు (ఆడ) దూడలకు బ్రుస్ ఎల్లో టీకాలు వేశారు. పాడి రైతులు సంవత్సరముకు రెండుసార్లు వారి పశువులకు తప్పనిసరిగా గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు వేయించడం ద్వారా గాలి కుంటి (గాలి అమ్మోరు) వ్యాధి నుంచి పశువులను సంరక్షించుకోవచ్చని తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు రాఘవ లారెన్స్ కుటుంబం



**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ నటుడు రాఘవ లారెన్స్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%ౌ%ఆలయ అధికారులు శ్రీవారి తీర్థాప్రసాదాలు అందచేసారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ బుల్లెట్ అనే సినిమాలో గెస్ట్ రోల్ చేస్తున్నాని తెలిపారు. మాత్రాం సోషియల్ కమ్యూనిటీ ప్రారంభించానని, దానిద్వారా సేవ చేస్తున్నాని పేర్కొన్నారు. అన్నిటికీ ఆ దేవుడే కారణం%ౌ%.ఆయన దయతోనే ఇదంతా చేయగలిగానని లారెన్స్ అన్నారు.

## సీఐ ఎస్ఐలను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఇటీవల బదిలీపై వచ్చిన పలమనేరు అర్బన్ సీఐ నరసింహారాజును, అర్బన్ ఎస్సై స్వర్ణ తేజను ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా జనరల్ సెక్రెటరీ, సూరపాకం యువరాజు, ఎం ఎస్ పి పలమనేరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు హరికృష్ణ, సీనియర్ నాయకుడు పొందు, ఎమ్మార్పీఎస్ ఎం.కోటూరు గ్రామ అధ్యక్షుడు సి.ఎస్ మణి,బైరెడ్డిపల్లి మండల సీనియర్ నాయకుడు వి. నాగరాజు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల హారాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## శ్రీవారిని దర్శించుకున్న న్యాచురల్ స్టార్ నాని, హీరోయిన్ ప్రియాంక మోహన్



**తిరుమల మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకుడు న్యాచురల్ స్టార్ నాని దర్శించుకున్నారు. 29వ తేది సరిపోదా శనివారం విడుదల సందర్భంగా చిత్ర కథానాయకి ప్రియాంక మోహన్, సతీమణి అంజనా, కుమారుడు అర్జున్ తో కలసి విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు,మాజీ టీటీడీ ఈవో %వీ+% గోపాల్, ఏపీ పంచాయితీ రాజ్ కార్యదర్శి కృష్ణ తేజలు స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%ౌ%ఆలయ అధికారులు శ్రీవారి తీర్థాప్రసాదాలు అందచేసారు.

## సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియంలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగినట్లు పాఠశాల కరస్పాండెంట్ గుణశేఖర్ తెలిపారు. వేడుకలకు ఏకవీర ఫౌండేషన్ ప్రతాప్ స్వామీజీ హాజరై విద్యార్థులకు సందేశాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు:ౕ: పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




## ఉప ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ మద్యం దుకాణాలు సిబ్బందిని ఆదుకోండి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం మద్యం దుకాణాలలో పనిచేసే సిబ్బంది ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రేణిగుంట విమానాశ్రయం నుండి అన్నమయ్య జిల్లా కోడూరు పర్యటనకు వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కలిసి ఉద్యోగ భద్రత కల్పించి అండగా నిలవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా తాము ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్నామని కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తమ ప్రాణాలకు సైతం తెగించి ఉద్యోగాలు చేశామని ఆ సమయంలో కొంతమంది ఉద్యోగులు ప్రాణాలు సైతం కోల్పోయారని వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల ఉద్యోగం పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుని ఏజెన్సీల ద్వారా అరకొర జీతాలు చెల్లించేదని వెల్లడించారు. ఉద్యోగులకు రావల్సిన బోనస్ లు, ఓటీ లు తదితర అలవెన్స్ లకు సంబంధించి ఒక్క రూపాయి చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని పవన్ కళ్యాణ్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు..తాము గత ప్రభుత్వం హాయంలో పత్రిక ప్రకటన ద్వారా ఇచ్చిన మద్యం దుకాణాల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే ఇంటర్, డిగ్రీ పూర్తి చేసుకున్న పేద,మధ్య తరగతి కుటుంబాలు చెందిన నిరుద్యోగులు అప్లై చేసుకున్నామని తెలిపారు. తమను డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా ఉద్యోగ నియామకాల ప్రక్రియ పూర్తి చేశారని తెలియజేశారు. ఇప్పుడు ఏర్పడిన నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టే మద్యం పాలసీ కి తాము వ్యతిరేకం కాదని తమకి ఏదొక చిన్నపాటి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని తెలిపారు. ఉద్యోగులు కోల్పోతే 18 వేల మంది సిబ్బందికి చెందిన కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తోందని మద్యం దుకాణం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఫోటో రైట్ అప్ పవన్ కళ్యాణ్ తో మద్యం దుకాణాలు సిబ్బంది

## రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది

**వాకాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల ప్రభయంతో సంబంధం లేకుండా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో న్యాయబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాకాడు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు, వాకాడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. వాకాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు కోడలూరు అనసూయమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చెప్పిన విధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన స్థానిక సంస్థలకు గౌరవాన్ని ఎటువంటి భంగం కలగజేయువద్దని చెప్పడం జరిగిందన్నారు. మండల సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని



సమావేశం లో సభ్యులు తీర్మానించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య, నిర్మల, ఎంపీడీవో వెంకటేశ్వరావు, తాహాసిల్దారు రామయ్య , వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, సచివాలయ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఎప్పుడు గొడవలే పట్టించుకోని కళాశాల యాజమాన్యం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరుకి, నారాయణవరం కు అనుసంధానమైన సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వెలుపల విద్యార్థులు నిత్యం ఘర్షణ పడుతూనే ఉంటారు. తద్వారా ట్రాఫిక్ అంతరాయం కలుగుతూనే ఉంటుంది. కళాశాల యాజమాన్యం మాత్రం మాకు



ఎటువంటి సంబంధం లేనట్లు వ్యవహరిస్తుంది. శనివారం ఉదయం మధ్యాహ్నం సినిమా తరహాలో విద్యార్థుల ఘర్షణ పట్టించుకునే నాధుడే లేదు. ఆటోవాలా హల్చల్, ఇకనైనా సంబంధించిన అధికారులు కళాశాల యాజమాన్యంపై విద్యార్థులపై తగు చర్యలు తీసుకోకపోతే, పుత్తూరులో ప్రశాంత వాతావరణము కోల్పోయే అవకాశం ఉన్నట్లు స్థానికులు గుసగుసలాడుతున్నారు.